THE ANDHRA PATRIKA - MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-8-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టుబాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

3002 33

సంపూర్ణ యాత్ర స్పెషల్ (కాకినాడ)
64 క్షేత్రములు 74 రోజులు
మహాభారతకాలికి రామేశ్వరమున్నూ గంగా పుష్కరములకు కాశీన్ని వెళ్లుట ఏర్పాటు చేయబడినది రెండు పూటలు భోజనము రైలు టిక్కెట్టుతో సహా రు. 370-0-0 లు 24 క్షేత్రములుగల దక్షిణాది యాత్రకు విడిగా 26 రోజులకు రు. 120 లు మాత్రమే 6—2—52న రాజమండ్రినుంచి బయలుదేరును. ఇంటరు క్లాసు కలదు. వివరములకు: యం. జి. శాస్త్రి, కాకినాడ.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 287 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 21-1-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

మద్రాసు అసెంబ్లీకి 224 మంది సభ్యుల ఎన్నిక

రష్యా నలభై ఏళ్లలో సాధించిన వాట్ని నాలుగేళ్లల్లో మనం సాధించ లేదని నిందించడం సబబుగాదు

—పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 16: కాంగ్రెస్ మహోపాధ్యాయుడు పండిత నెహ్రూ నేడు పారదర్శనములను, సువర్ణ మయములను అయిన ఉత్తరప్రదేశ్ పల్లెసీమలలో పర్యటించారు. నెహ్రూ నేడు పర్యటించిన ప్రాంతము చరిత్ర ప్రసిద్ధమైనది సూచాన్. మహాభారత సంగ్రామకాలమునుండి 1857 సంగ్రామ స్వాతంత్ర్య సంగ్రామమువరకు భారతదేశ భావిని నిర్ణయించిన అనేక మహా సంగ్రామాలు యీ ప్రాంతంలో జరిగాయి. నెహ్రూగారు స్పెషల్ విమానములో 280 మైళ్ళు ప్రయాణించి 6 పట్టణాలలో ఉపన్యసించారు. మీరాబాబాను, బిజ్నూర్, మహాదాస్ పూర్, ముజఫర్ నగర్, మీరట్‌లలో జరిగిన ఈ సభలకు దాదాపు 7 లక్షల మంది హాజరయ్యారు.

ప్రజాసభకు పునరుద్ధరణకాలా మంత్రి అజిత్ ప్రసాద్ జైన్, ఆర్థికశాఖ మంత్రి మహావీర్ త్యాగి హాజరై చేస్తున్న నియోజకవర్గాల్లోను, రాష్ట్రీయ కాపవసభకు ఇద్దరు ఉత్తరప్రదేశ్ మంత్రులు పోటీచేస్తున్న నియోజకవర్గాల్లోనూ పండితనెహ్రూ నేడు సంచారం చేశారు.

నెహ్రూగారు నేడు చరిత్ర ప్రసిద్ధమైన మీరట్ పట్టణానికి బయ్యిపాయం మనుయుమన 3 లక్షలమంది సమావేశమైన సభలో ఉపన్యసించారు. 1857 [illegible] సంగ్రామ [illegible] లకు ఆకర్షణలు, హిందూ-ముస్లిమ్ [illegible] 1947 [illegible] విజయపడి ఈ రాష్ట్రాలను విభజించాలని పాకిస్థాన్ కోరిన కోర్కెను అంగీకరించుకొని తరువాత దేశ విభజన జరిగింది. భారతీయ జనసంఘ కార్యకలాపాలు దేశానికి మహాపకార హేతువులు. భారతదేశము అమెరికాను పోలియటు రష్యాను జయిస్తుందని హిందూమహాసభ కార్యదర్శి ఇటీవల ఉపన్యసిస్తూ అన్నాడు. ఇంతకంటె హాస్యాస్పదము, అవివేకం వేరే ఉంటుందా?"

రష్యాతో పోల్చడం న్యాయం కాదు

పండిత నెహ్రూ నేడు విజ్నూర్ జిల్లా జాగినాలో ఒక ఎన్నికల సభలో ఉపన్యసించారు. ఈ జిల్లా టి రెటు పరిశ్రమద్వారా వున్న గార్వాల్ జిల్లాకు ప్రక్కనువున్నది.

భారతదేశ పరిస్థితులను సోవియటు రష్యా పరిస్థితులతో పోల్చడం న్యాయం కాదని జాగినాసభలో నెహ్రూగారు చెప్పి ఇంకా ఇలా అన్నారు:

"స్వతంత్ర భారతదేశానికి నాల్గు సంవత్సరాలు మాత్రమే నిండాయి. రష్యావిప్లవం జరిగి 34 సంవత్సరాలయింది. కనుక ప్రస్తుత భారత పరిస్థితులను రష్యా విప్లవానంతరం నాల్గు సంవత్సరాల పరిస్థితులతో పోల్చడం సమంజసంగా వుంటుంది. 18 సంవత్సరాలు జారీచక్రవర్తులవారే సోవియట్ రష్యా నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అమలు చేయగలిగింది. ఈ పనిని మనం 12 మాసాల్లో సాధించాలంటున్నారు. చిల్లరపార్టీలు దేశానికి ఉపద్రవం తెచ్చిపెట్టుతవి. ఇట్టి పార్టీలు దేశద్రోహులయితే స్థిరమైన ప్రభుత్వము, బలీయమైన ప్రభుత్వం దేశద్రోహ ఆశలు నన్నగిల్లుతవి. కనుక కాంగ్రెసును బలపరచాలి. దేశానికి మేలు చేయగలది ఒక్క కాంగ్రెస్. ఈ కారణంచేత అందరు కాంగ్రెస్‌కు వోటు చేయాలి."

రూర్కీ ప్రజలకు ఉద్బోధ

రూర్కీలో దాదాపు 25 వేలమంది ప్రజలు నెహ్రూగారి ఉపన్యాసం విన్నారు. ఈ పట్టణము రూర్కీ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయ స్థానము. వాలామంది విద్యార్థులు, కరణాకరులు సమావేశమైవున్న ఈ సభలో పండితుడు ఉపన్యసిస్తూ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసే కృషిని మనం జయప్రదంగా సాగించాలనీ, మహాభారతములో మేధావంతులు తెలిపినట్లను, కష్టపడి పనిచేసే వారి కష్టాన్ని వినియోగించుకోడానికి యింతైనా అవకాశం వున్నదన్నారు.

మహాదాస్‌పూరులో, రైల్వేస్టేషను వద్దను, తరువాత ఎన్నికల సభలలోను జనులు కిక్కిరిసిపోయి నెహ్రూగారికి ఘనమైన స్వాగతం యిచ్చారు. దాదాపు 2½ లక్షలమంది సభకు హాజరయ్యారు. జనసమ్మర్దంవల్ల రోగులు స్పృహతప్పింది.

మంత్రి చంద్రమౌళిగారితో పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

ఆంధ్ర జిల్లాల్లో మరికొన్ని అసెంబ్లీస్థానాల ఫలితాల ప్రకటన

విజయవాడ, జనవరి 20 రాష్ట్ర అసెంబ్లీలోని 375 స్థానాలకూ ఇప్పటికి 224 మంది సభ్యులు ఎన్నిక పూర్తి అయింది, ఆంధ్రజిల్లాలనుంచి (మద్రాసు, బళ్లారితో సహా) 82 మంది ఎన్నికైనారు. వీరిలో కాంగ్రెసువారు 21, కమ్యూనిస్టులు 22, ప్రజాపార్టీవారు 12, కృషికర్ లోక్ పార్టీ 7. సోషలిస్టులు 7 గురు వున్నారు. రాష్ట్రం మొత్తంమీద కాంగ్రెసుకు 93 స్థానాలు లభించినవి.

చేపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి కల్లూరి చంద్రమౌళిగారు కమ్యూనిస్టు అభ్యర్థితో పోటీచేసి వోడిపోయారు. కృష్ణాజిల్లా, నూజివీడునుంచి కాంగ్రెస్ అభ్యర్థి వుయ్యూరు కమారరాజాగారు ఎన్నికైనారు.

ఓంగోలు

ఈ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు యిద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికైనారు.

కొనుకు త్రిమూలకొండయ్య (కమ్యూ)	(రి) 87716
మాదల నారాయణస్వామి (జ)	కమ్యూ 88718
భారగోపాలకృష్ణ (స్వ)	16455
బాచినకుబ్బారావు (కృ)	66284
కొనుమాని కోటయ్య (కృషి)	10588
దుంప రామకృష్ణారెడ్డి (ప్రజా)	10525
పాగిలి జయరామరాజు (కాం)	9809
కొమ్ము రాఘవయ్య (స్వ)	8025
ధాదా రామస్వామి (ప్రజా)	7890
[illegible] (కాం)	7302
బండికోటయ్య (స్వ)	8402
పొన్నపల్లి రామదాసు (స్వ)	2585
రాయపూడి ఎల్లమంద [స్వ]	2418
మద్దుమూల వెంకటేశ్వర్లు [స్వ]	1788

మూలకొండయ్య నారాయణస్వామి ఎన్నికైనారు.

భారగోపాలకృష్ణ, బాచిన కుబ్బారావుగారలు మినహా మిగతా అందరు డిపాజిట్ పోయింది.

గుంటూరుజిల్లా-రేపల్లె [కమ్యూనిస్టు]

ఈ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభ, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి కొటూరు హనుమంతరావుగారు ఎన్నికైనారు. మిగతా అభ్యర్థుల తోపాటు వీరితో పోటీచేసిన మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి గొల్లకల్లూరి చంద్రమౌళిగారు మూడు 10 వేలఓట్ల తేడాతో ఓడిపోయారు.

నియోజకవర్గం: ఓటర్లు 71067 పోలైనఓట్లు 56595.

కొటూరు హనుమంతరావు (కమ్యూ)	29116
కల్లూరి చంద్రమౌళి (కాం)	19105
గోగినేని రామనాథం (కృషికర్)	5063
నీలం రాఘవయ్య (కె.యం.పి.)	1960
పరిగల పాల్ (సోషలిస్టు)	1223
చెల్లని ఓట్లు	128

(2-వ పేజీ చూడుడు)

"ట్యునీషియా స్వాతంత్ర్య పోరాటంలో మీరు సహాయపడాలి"

పండిట్ నెహ్రూకు జాతీయవాదుల విజ్ఞప్తి

కైరో, జనవరి 19: ట్యూనీషియా విషయంలో వెంటనే జోక్యం కల్పించుకుని సహాయపడవలసిందని ట్యూనీషియా జాతీయనాయకులు ఈ వేళ ప్రధాని నెహ్రూకు ఒక విజ్ఞప్తి చేశారు.

ఆ తంతివార్తలో ఇండోనీషియాకు సహాయపడ్డట్టు తమకుకూడా సహాయపడవలసిందిగా వేడుకోలు చేశారు. గత సంవత్సరం మార్చినెలలో ట్యూనీషియా జాతీయ రాయబార వర్గం భారతదేశానికి వచ్చిన నాటి ఉదంతాన్ని నెహ్రూకు జ్ఞప్తికి తెచ్చారు.

ట్యూనీషియా జాతీయవర్గ ప్రతినిధి ఒకరు పత్రికావిలేఖరులతో ఇలా అన్నారు:

'ట్యూనీషియా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో వుంది. ఫ్రెంచివారు దేశం (పరిపాలకులు) ఒత్తిడి చేస్తున్నారు. ఆర్టులు, కాల్పులూ జరిపి ప్రజల్ని కూడలగొట్టాలని చూస్తున్నారు. కాని మా పరిపాలకులు ఫ్రెంచివారి ఒత్తిడికి లొంగిపోకుండా యింకా ప్రతిఘటించుతూనే వున్నారు. ఫ్రెంచి సైన్యాలు మా పరిపాలకుని కోటను ముట్టడించివున్నయ్. అరెస్టయిన జాతీయనాయకులతో పొత్తుపదులుగా పలసిందనీ, ప్రభుత్వాన్ని దేర్పాటు చేయవలసిందనీ ఆయన్ను వత్తిడిచేస్తున్నారు. ఏ విధేయమైనా ట్యూనీషియా ప్రజలతమ స్వాతంత్ర్యం కొరకు తుదిదరకూ పోరాడటానికి సంసిద్ధులైవున్నారు.

ఈ జాతీయోద్యమం ఒక్క ట్యూనీషియాతో ఆగదు కాదు. ఉత్తర ఆఫ్రికాలోని ఫ్రెంచి పలపలన్నిటిలోకి వ్యాపించి తీరుతుంది అన్నారు.

సమితిలో లిబియాకు సభ్యత్వం

భద్రతా మండలిలో త్వరలో పాకిస్తాన్ ప్రతిపాదన

పారిస్, జనవరి 19: ఐక్యరాజ్యసమితిలో లిబియాకు సభ్యత్వం ఇవ్వాలని ఇకముందు జరిగే భద్రతామండలి సమావేశాలలో ప్రతిపాదించ దలుస్తున్నట్లు పాకిస్తాన్ ఈ రోజున ప్రకటించినది. సమితి ఆధ్వర్యం క్రింద లిబియా డిసెంబరు 24వ తేదీని స్వతంత్ర మైనది.

భద్రతామండలి అధ్యక్షునికి ఈ సందర్భంలో పంపిన లేఖలో సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్ అహ్మద్ సాలాఖారీ ఇలా తెలియచేశారు:-"లిబియా సభ్యత్వం విషయమై పాకిస్తాన్ ప్రతినిధివర్గం సమితిలో అధికారరీత్యా ఒక ప్రతిపాదన చేయనున్నది. ఈ విషయాన్ని భద్రతామండలి సాధ్యమైనంత త్వరలో పరిశీలించాలని పాకిస్తాన్ అభ్యర్థిస్తున్నది."

అణ్వస్త్రాలకంట్రోలుకురష్యాప్రతిపాదన: నిరాయుధీకరణ సంఘం పరిశీలించాలని సమితి నిర్ణయం

పారిస్, జనవరి 19: అణుబాంబు నిషేధాన్ని, కంట్రోలును ఏకకాలమున చేయడానికి రష్యాచేసిన సూచనను సమితిలోలూకు 12 దేశాలవారితో కూడిన ఆయుధ విసర్జన కమిషనుకు నివేదించారు.

సూతన పోలియటు శాంతిపథకము నుండి 5 అంశాలు పంపుతూ రాజకీయ ఉపసంఘం అందజేసిన తీర్మానాన్ని సమితి సర్వసభ్యసమావేశం 40-5 వోట్లతో ఆమోదించింది. ముగ్గురు వోటు చేయలేదు. జూలై 15 తేదీలోపుగా ప్రపంచ ఆయుధ విసర్జనసభను సమావేశపరచాలని ఈనూతనతీర్మానం కోరుతున్నది.

రాజకీయసంఘం నిరాకరించిన అంశాలు: అట్లాంటిక్ ఒప్పందం న్యాయ విరుద్ధమైన సంస్థ అని ప్రకటించాలి. (2) బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, సోవియటు యూనియను శాంతిప్రణాళిక చేసుకోవాలి. (3) యుద్ధ విరామ నిష్పందంజరిగిన మూడు నెలలలోపుగా కొరియానుంచి విదేశీ సైన్యాలు ఉపసంహరింపవలసి వస్తుంది.

గ్రీసు

కొరియా విషయంలో గ్రీసు ప్రతినిధి పాపాడిమాస్ ఇలా అన్నారు: "కొరియా సమస్యకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం కనుగొనాలి. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఆలస్యం చేయడం ఆత్మహత్యతో సమానం

ట్యూనీషియాలో అశాంతి

ప్రజలకూ, పోలీసులకు సంఘర్షణ

ట్యూనిస్, జనవరి 19: ట్యూనిస్‌లో అల్గీరియా జాతీయవాద కార్యకర్తలను, అల్గీరియ కమ్యూనిస్టులను అరెస్టుచేసిన కారణంగా ప్రారంభమైన అల్లరులు నేటికి పోలీసులకు ప్రజలకు మధ్య సంఘర్షణలుగా పర్యవసించాయి. పోలీసుల కాల్పుల ఫలితంగా 7 గురు ప్రజలు చనిపోయారు. 29 మంది గాయపడ్డారు.

ఈ సందర్భంలో జరిగిన కొట్లాటల్లో పేర్కొనదగింది మేట్యూర్‌లో జరిగిన కొట్లాట. ఇది జాతీయ పక్షాల ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య జరిగింది. పోలీసు కాల్పులు జరిగించారు. 7 గురు ప్రదర్శకులు చనిపోయారు. 26 గురు గాయపడ్డారు. ఇందులో 10 మంది స్థితి విషమకరంగా వుంది.

ట్యూనిస్‌లో గూడా సంఘర్షణలు, ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు కాల్పుల విద్యార్థులమీద కార్మికులమీద కాల్పులు జరిగించారు. ముగ్గురికి గాయాలు తగిలాయి.

ట్యూనిస్ పరిసరాల్లో జరిగిన ఒక ప్రదర్శనాల్లో 8 మందిలుమంది ట్యునీషియన్‌లు పాల్గొన్నారు. నియో డెస్టూర్ పార్టీ (జాతీయవాదం) నాయకుడు బుర్గుయిబా జాతీయవాదానికి అంటూ నినాదాలు చేశారు. (ఈ బుర్గుయిబా ఫ్రెంచి పరిపాలకులు అరెస్టు చేశారు) ప్రదర్శకులు ఒక యూరోపియన్ హోటలుమీద దాడిచేశారు. ఒక ట్రాంకారును నాశనంచేశారు. ఫ్రెంచిపోలీసు పరిపి చెదరకొడదామని కాల్పులు జరిగించి 8 మందిని చంపారు. 26 మందిని గాయపరిచారు.

ట్యూనిస్ జాతీయవాద నాయకులను అరెస్టు చేయడాన్ని ఫ్రెంచి పోలిటికల్‌పార్టీ తీవ్రంగా ఖండించింది. ఫ్రాంకో-ట్యూనీషియన్ సమస్యను సత్వరంగా పరిష్కరించాలని, అందుకు గాను మంచిగా చర్చలు జరపాలని ఫ్రెంచి ప్రభుత్వాన్ని అర్థించింది.

భారత పారిశ్రామిక అభివృద్ధి

వాణిజ్య, పరిశ్రమలశాఖనివేదిక

న్యూఢిల్లీ జనవరి 19: భారత దేశంలో, 1950 సం॥ము కంటె 1951 సం॥ములో పారిశ్రామిక ఉత్పత్తి హెచ్చిందని భారతప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ నివేదిక తెలుపుతున్నది.

ఈ పారిశ్రామికోత్పత్తి 1950 సం. కంటె 100 కి 15 వంతులు, 1946 సం॥ముకంటె 20.6 వంతులు హెచ్చింది. దాదాపు అన్ని పరిశ్రమలలోను ఉత్పత్తి అధికమయింది. యుద్ధానంతర సంవత్సరాల్లో దొప్పయా కనపడని అభివృద్ధి 1951 లో పొడమూపింది.

1950 సం॥ములో 14,604 మోటారు కార్లు, ట్రక్కులూ నిర్మితమై వుండగా 1951 సం॥ములో 22.282 నిర్మింపబడినవి. అభివృద్ధి నూటికి 53 వంతులు.

నూతన పరిశ్రమలను నిర్మించే కృషి 1951 సం.ములో బాగా సాగింది. పిండ్రీ ఎరువుల ఫాక్టరీ ఉత్పత్తి ప్రారంభించింది. యంత్ర పరికరాల ఫాక్టరీ ఒకటి స్థాపితమైంది. కొప్ప పెట్రోలియము శుద్ధి కర్మాగారాలను స్థాపించడానికి ఒప్పందాలు జరిగాయి.

పరిశ్రమ లన్నిటికి ప్రాణాధారమయిన బొగ్గు ఉత్పత్తి 100 కి 11 వంతులు పెరిగింది. సిమెంటు ఉత్పత్తి 100 కి 24 వంతులు, ఉక్కు ఉత్పత్తి 100 కి 10 వంతులు పెరిగింది. నూలుఉత్పత్తి, బట్టలఉత్పత్తి విశేషంగా పెరిగింది. ప్రతినూలునూచీ సంఖ్య 1950 సం॥లో 85 కి అయివుండగా 1951 సం॥ములో 97 గా వుండేదు. ఇట్లానే బట్టలఉత్పత్తిగూడా 93.8 నుండి 109.8 వరకు పెరిగింది. బొంబాయి మిల్లులకు గతసంవత్సరం చక్కెర్ద పాదంలో తగినవంతవిద్యుచ్ఛక్తి లభించక పోయినను ఉత్పత్తి 1950 సం॥ కంటె హెచ్చుగానే ఉంటుందని అనుకుంటున్నారు. ఎలెక్ట్రిక్ మోటార్లు, ఎలెక్ట్రిక్ లాంపులు, ఎలెక్ట్రిక్ ఫ్యాన్లు, డ్రై సెల్స్, స్టోరేజ్ బాటరీలు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణము హెచ్చింది. కట్టుయంత్రాలు, డీజిలుయింజన్‌లు యంత్ర పరికరాలు, హారికేషన్‌లాంతరులు నిర్మాణము చాలా హెచ్చింది.

గవర్నర్లు రాజప్రముఖుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 19: ఇండియా అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మార్చి 14, 15 తేదీలలో ఢిల్లీలో గవర్నర్లు రాజప్రముఖుల సమావేశం ఏర్పాటుచేశారు. ఎన్నికల ఫలితంగా కొత్త శాసనసభలలో వచ్చే మార్పులు, తత్సంబంధమైన ఇతర విషయాలపై ఆ సమావేశంలో చర్చలు జరుగుతవి.

ఆంధ్రలో మరిరెండు పార్లమెంటు స్థానాల ఫలితం

విశాఖలో స్వతంత్రఅభ్యర్థి గుడివాడలో కమ్యూనిస్టుఎన్నిక

మద్రాసు, జనవరి 20: విశాఖపట్టణం, పార్లమెంటుస్థానానికి స్వతంత్ర అభ్యర్థి డా॥ లంక సుందరం, గుడివాడ పార్లమెంటు స్థానానికి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కడియాల గోపాలరావు గారలు ఎన్నికైనారు. ఇంతవరకూ ఆంధ్రలో ఫలితాలు ప్రకటింపబడిన 10 పార్లమెంటు స్థానాలలో కాంగ్రెసుకు [బహ్మారి పహా] మూడుస్థానాలు మాత్రం లభించాయి. కమ్యూనిస్టులకు రి స్వతంత్రులకు 4 లభించాయి.

రాష్ట్ర మొత్తంమీద నిన్నటివరకు ప్రకటింపబడిన 9 స్థానాలలోనూ, వక్షీణాదిన ఒకటిమాత్రం కాంగ్రెసుకు లభించింది. ఇంతవరకు ఈ రాష్ట్రానికి పార్లమెంటులోఉన్న 75 స్థానాలలోనూ, 88 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినాయి. వాటిలో కాంగ్రెసు 17 కి. యం. పి. 1 కమ్యూనిస్టు 8 తమిళనాడు టాయిలర్స్ 2 కామన్ పీలు 8 పార్శ్వర్దుబ్లాక్ 1 స్వతంత్ర 6.

విశాఖపట్టణం

ఈద్విసభ్యనియోజకవర్గం రిజర్వుడు స్థానానికి స్వతంత్ర అభ్యర్థి గాం మల్లు దొర యిదివరకే పోటీ లేకుండా ఎన్నికైనారు. జనరల్ స్థానానికి యిప్పుడు డాక్టరు లంక సుందరంగారు ఎన్నికైనారు.

వివరాలు:

నియోజకవర్గం ఓటర్లు	707707
పోలైనఓట్లు	8,89476
డా॥ లంక సుందరం (స్వ)	140718
కె. సుబ్బరాజు (కాం)	124102
ఈటి సీతయ్యనాయుడు(కృషికా)	74556

గుడివాడ (కమ్యూనిస్టు)

ఈ నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కడియాల గోపాలరావు ఎన్నికైనారు.

వివరాలు:

నియోజకవర్గం ఓటర్లు	851988
పోలైనఓట్లు	275902
కడియాల గోపాలరావు (కమ్యూ)	142441
దుగ్గిరాల బలరామకృష్ణయ్య (కాం)	86601
టి.వి.హనుమంతరావు(కృషికా)	46860

తంజావూరు (కాంగ్రెసు)

ఈ నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థి ఆర్. వెంకట్రామన్ ఎన్నికైనారు. ఇక్కడ పోటీచేసిన ముగ్గురిలో ఒకరికి డిపాజిట్ పోయింది.

వివరాలు: నియోజకవర్గం ఓట్లు 387580. పోలైనవి 201724.

ఆర్. వెంకట్రామన్ (కాం)	92488
ఆర్. ఎస్. కర్మ (స్వ)	87476
డి. డి. దాసన్ (స్వ)	21765

దాసన్‌కు డిపాజిట్ పోయినది.

మద్రాసు పార్లమెంటు నియోజకవర్గంలో ఎన్నిక

మద్రాసు, జనవరి 20: మద్రాసు పార్లమెంటు నియోజకవర్గంలో పోల్ అయిన ఓట్ల లెక్కింపు ఈరోజు ప్రారంభమైనది. ప్రజాపార్టీ అభ్యర్థి ఎ. ఆర్, వి. ఆచారికి, జస్టిస్ పార్టీ అభ్యర్థి బాలసుబ్రహ్మణ్య ముదలియార్‌కు వచ్చిన ఓట్ల లెక్కింపు పూర్తియినది. శ్రీ ఆచారికి దాదాపు 7,500 ఓట్లు, శ్రీ బాలసుబ్రహ్మణ్య ముదలియార్‌కు దాదాపు 62,700ఓట్లు వచ్చినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఓట్ల లెక్కింపు జరగుతున్నది. మొత్తం పోల్ అయిన ఓట్ల సంఖ్య 1,97,000.

ప్రజాసభకు బొంబాయి నుండి

బొంబాయి, జనవరి 20: మెహసానా వెస్టునియోజకవర్గంనుండి ప్రజాసభకు పోటీచేసిన భారతీయ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అభ్యర్థుడు, కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ భండూభాయ్‌దేశాయ్‌ని స్వతంత్ర అభ్యర్థి శ్రీ తులసీ చందన్ కిలాచంద్ ఓడించారు.

	ఓట్లు.
కిలాచంద్	1,10,478
దేశాయ్	1,06,414.

భోజ్ నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి చంద్రశేంకర్ భట్ కొల్హాపూరు. సీతారా నియోజకవర్గంలోని జనరల్ స్థానంనుండి బి. హెచ్. ఖర్దేకర్ (స్వ), రిజర్వ్‌డ్ స్థానంనుండి కాంగ్రెసు అభ్యర్థి కె. ఎల్. మోరే ప్రజాసభకు ఎన్నికైనారు.

ఈ రోజున మరిరెండు ప్రజాసభ స్థానాల ఫలితాలు వెలువడినవి. ఇవి రెండూ కాంగ్రెసుకే లభించినవి. నూరత్ నియోజకవర్గం జనరల్ - కన్నయలాల్ భాగాభాయ్ దేశాయ్, రిజర్వ్‌డ్ స్థానానికి బహదూర్‌భాయ్ కుత్తెభాయ్ పటేల్ ఎన్నికైనారు.

షోలాపూర్ ప్రజాసభ నియోజకవర్గంలో ఎన్నికఫలితాలు కూడా ఈరోజున ప్రకటింపబడినవి. రిజర్వ్‌డ్ స్థానానికి షెడ్యూల్డు తెగలవారి ఫెడరేషన్ నాయకుడు పి. ఎన్. రాజభోజ్, జనరల్ స్థానానికి ఫెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ అభ్యర్థి ఎస్. ఎస్. మోరే ఎన్నికైనారు. కాని ఓట్ల లెక్కింపు ఇంకా ముగియలేదు.

తటస్థ ప్రాంతంపై బాంబులు

కొరియాలో కమ్యూనిస్టుల అభియోగం

టోకియో, జనవరి 19: కొరియాలో, తటస్థ ప్రాంతమైన పాన్‌మున్‌జాంకు పోయే కోడుపంటల, యుద్ధ ఖైదీలను తీసుకుపోతున్న కమ్యూనిస్టు ట్రక్కులమీద, మిగ్రేమండలి విమానాలు బాంబులు వేసినట్టు కమ్యూనిస్టులు ఈవేళ యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంముందు ఫిర్యాదు చేశారు. KH బుధవారం ఇలానే కేసాంగ్ తటస్థ ప్రాంతంలో బాంబులు వేశారని కమ్యూనిస్టులు లోగడ చేసిన ఫిర్యాదుపై, విచారణ ముగిసిన వెనువెంటనే తిరిగి ఈ ఫిర్యాదు చేశారు.

ఈ తర కొరియానుంచి కుతంత్రాత్రులను తీసుకు వెడుతున్న రైలుమీద, హాన్ నోబిడ్డి ప్రాంతంలో మిత్ర మండలి విమానాలు బాంబులు వేసినట్టు కమ్యూనిస్టు పత్రికలు మరొక ప్రకటన చేశాయి.

పాన్‌మున్‌జాన్‌లో జరుగుతున్న కొరియా శాంతి సంప్రతింపులలో ఈవేళ కూడా యేమంత సుముఖభావం కనబరచట్లు తెలుస్తోంది. సమావేశం తిరిగి లేవు జరుగుతుంది.

బుధవారం కేసాంగ్ వద్ద సంఘటన జరిగినట్లు నిర్ధారించటానికి తగిన నిదర్శనాలేవీ లభించలేదని, ఐక్యరాజ్య సమితి ప్రతినిధి కమ్యూనిస్టులకు తెలియ చేశారు.

ఐక్యరాజ్య సమితి తరఫున పర్యవేక్షణగా స్వేచ్ఛగా సంచరించుచున్న మూడ్యూ రిడ్జిపై ఈవేళ టోకియో నుంచి ముప్‌సాన్ వచ్చారు. వైస్ అడ్మిరల్ టర్నర్ జాయనీ, శాంతి సంప్రదింపులలో పాల్గొంటున్న యితర ప్రతినిధులూ కలుసుకున్నారు. వీరి సమాలోచన వివరాలు ప్రకటించలేదు.

కొరియా యుద్ధంలో ఐక్యరాజ్య సమితి సైన్యాలు, నవంబర్ మాసంలో 275 విమానాలనూ, డిశంబరులో 309 విమానాలను నష్టపడినట్లు న్యూఢిల్లీ వార్తాసంస్థ ప్రకటించింది. జనవరి నష్టాలు ఇంకా అధికంగా వుంటాయని ఈ వార్తాసంస్థ అంచనా వేస్తున్నది.

పెకింగ్ రేడియో అభియోగం

టోకియో, జనవరి 19: శాంతి సంప్రదింపులను భగ్నం చెయ్యటానికి అమెరికనులు కొండాంగ్‌లోని కమ్యూనిస్టుల శిబిరాలపై యుద్ధఖైదీల నుకొనుత్రై జనవరి 14 న తేదీన బాంబులు వేశారని నిన్న పెకింగ్ రేడియో ప్రకటించింది. కమ్యూనిస్టులు యుద్ధఖైదీలను సరిగా చూడలేదనే కొత్త తగాదాను తీసుకురావటానికి యిలాంటి చర్యలకు పూనుకుంటున్నారని ప్రకటించింది. ఆ నాటి దాడిలో 8 ఇళ్లు కూలిపోయినట్లూ, దక్షిణకొరియా యుద్ధఖైదీలు 15 మంది చనిపోయినట్లూ, 54 మందికి గాయాలు తగిలినట్లూ ప్రకటించారు. యుద్ధఖైదీల జాబితాలను పరస్పరం అందజేసుకున్న తక్షణమే ఈ సంఘటన జరిగిందని తాము జాబితా యివ్వక పోయినట్లయితే ఈ రహస్యప్రదేశం అమెరికనులకు తెలిసే సావకాశమే లేదని కొరియా సైనికాధికారి తెలుపుతున్నాడు.

లండన్ మ్యూజియంలోని బౌద్ధ పరివ్రాజకుల అస్థికలు

ఇండియాకు సింహళ ప్రభుత్వ అభ్యర్థన

కొలంబో, జనవరి 19: ప్రస్తుతం లండన్‌మ్యూజియంలో ఉన్న బౌద్ధ పరివ్రాజకుల పవిత్రమైన అస్థికలలో కొన్ని తిమకులభ్యమయ్యేటట్లు మాడవలసినదని సింహళప్రభుత్వం భారతప్రభుత్వాన్ని అభ్యర్థించినది. ఈ అభ్యర్థనను భారతప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నట్లు ఇక్కడి ఇండియా హైకమిషనరు శ్రీ కేశవ మీనన్ గతరాత్రి సింహళప్రధాని డి. ఎస్. సేనానాయకేకు స్వయంగా తెలియపరిచారు.

టారిఫ్ కమిషన్ నియామకం

బొంబాయి, జనవరి 19: భారత ప్రభుత్వం 1951 టారిఫ్ కమిషన్ చట్టం 8 వ సెక్షన్ ననుసరించి టారిఫ్ కమిషన్‌ను నియమించినది. టారిఫ్ కమిషన్‌కు అధ్యక్షుడుగా శ్రీ జి. ఎల్. మెహతా నియుక్తులైనారు. డాక్టరు బి. వి. జారాయణస్వామి నాయుడు శ్రీ బి. ఎన్. అడార్కర్ సభ్యులు.

టారిఫ్ కమిషన్ చట్టం 1952 జనవరి 21 వ తేదిన అమలులోనికి వస్తుందని కూడా కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినది.

మద్రాసు, జనవరి 20: అల్లాడి కృష్ణస్వామయ్యగారికి ఢిల్లీ విశ్వకళా పరిషత్తువారు 'న్యాయ శాస్త్రవేదు' బిరుదం ఇచ్చినందుకు రవీంద్రపోలులో నిన్న సభాస్థానసభ జరిగింది. డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు అధ్యక్షత వహించారు. శ్రీ రాజగోపాలాచారి ప్రభృతులు శాంతిభద్రతల స్థానసభకు శ్రీ అల్లాడి చేస్తున్న సేవను ప్రశంసించారు. కృష్ణస్వామయ్యగారు ఉచితరీతిన ప్రత్యుత్తరం ఇచ్చారు. సభ ముగిసింది.

అసెంబ్లీకి 224 మంది సభ్యులు ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా-నూజివీడు [కాంగ్రెసు]

ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు, కాంగ్రెసు అభ్యర్థి మేకా రంగయ్యప్పారావు గారు ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు 69997.
పోలైనఓట్లు 55278.

రాజా మేకా రంగయ్యప్పారావు (కాం)	30671
పి. వి. రాఘవయ్య (స్వ)	24607
చెల్లని ఓటు	84

విశాఖజిల్లా-విజయనగరం సోషలిస్టు (2 స్థానాలు)

ఈ ద్విసభ్య నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభ జనరల్ స్థానానికి పి. వి. ఆర్. గజపతిరాజు రిజర్వుడు స్థానానికి జి. సూర్యనారాయణరావు (ఉభయులు సోషలిస్టుపార్టీఅభ్యర్థులు) ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	146158
పోలైనఓట్లు	184041

జనరల్ :

పి.వి. ఆర్. గజపతిరాజు (సో)	52548
జి. అప్పలస్వామి (స్వ)	16120

రిజర్వుడు :

జి.సూర్యనారాయణరావు(సో)	50171
పి.సూర్యనారాయణరావు(కాం)	9117
సాకేటి గురువులు (కె. ఎం. పి.)	6085

మద్రాసు-మైలాపూరు కాంగ్రెస్

ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి పి. ఆర్. రామస్వామి ఎన్నికైనారు. వీరికో పోటీచేసిన 18 గురు అభ్యర్థులకు డిపాజిట్ పోయింది.

నియోజకవర్గం ఓటర్లు	74076
పోలైనఓట్లు	40123
పి. ఆర్. రామస్వామి (కాం)	15467
ఎస్. కృష్ణమూర్తి (స్వ)	4004
ఎం. కన్నియప్పన్ (స్వ)	3279
ఇ. ఆదిమూలం (స్వ)	3405
ఎ. వి. రామన్ (స్వ)	2552
కె. కృష్ణన్ (స్వ)	3089
ఎం. ఎస్. అప్పారావు (సో)	2501.
పి. కన్నప్పన్ (స్వ)	1698.
ఎ. పి. బాలసుందరం నాయకర్ (జస్టిస్)	1377.
డా॥ శకుంతలబాయ్ (స్వ)	979.
ఎం. ఎస్. అరుణాచలం (కె. ఎం. పి)	652.
శ్రీమతి ఎం. ఎస్. బాలమ్మాళ్ (స్వ)	425.
ఎ. శకుంతల (స్వ)	362.
ఎ. కుప్పుస్వామి (ఫా. బ్లా. రూ)	333
చెల్లనివోట్లు	15

దక్షిణాది

పలని [స్వతంత్ర]

ఈ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు స్వతంత్రఅభ్యర్థి ఎం. పి. మంగళగౌండర్ ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	65738.
పోలైనవోట్లు	42445.
యం. పి. మంగళగౌండర్ (స్వ)	26700.
పి. ఎస్. కె. లక్ష్మీపతిరాజు (కాం)	10827.
ఆర్. రామరాజ్ (కమ్యూ)	5922.

కమ్యూనిస్టు అభ్యర్థికి డిపాజిట్ పోయింది.

ఆధూర్ [కాంగ్రెసు]

ఈ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసుఅభ్యర్థి డా॥ శ్రీమతి సుందరం రామచంద్రన్ ఎన్నికైనది.

నియోజకవర్గం వోటర్లు	74601.
పోలైనవోట్లు	46957.
డా॥ శ్రీమతి సుందరం రామచంద్రన్ (కాం)	25849
మణి చెట్టియార్ (స్వ)	15338
ఆర్. పదాళివం (కె. యం. పి.)	5697
కె. యం. పి. అభ్యర్థికి డిపాజిట్ పోయింది.	

పొన్నేరి (రెండుస్థానాలు)

కె. యం. పి.

చంగల్పట్టు జిల్లాకు చెందిన యీ ద్విసభ్య నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభ, జనరల్, రిజర్వుడు స్థానాలకు కె. యం. పి. పార్టీ అభ్యర్థులు ఎన్నికైనారు. జనరల్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి గౌ॥ యం. భక్తవత్సలంగారు 8 వేలపై చిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. భక్తవత్సలం గారి ఓటమితో యిప్పటికి మంత్రులలో 5 గురు ఓడిపోయారు.

వివరాలు:

నియోజకవర్గం ఓటర్లు	183788
పోలైనఓట్లు	140118.

జనరల్ :-

కె. గజపతిరెడ్డి (కె.యం.పి.)	28626
యం. భక్తవత్సలం (కాం)	17985
యం. వెంకటకృష్ణశర్మ (స్వ)	4007.

రిజర్వుడు :

ఎ. చెంగల్రాయ్ (కె.యం.పి.)	27480
పి. లక్ష్మణస్వామి (కాం)	14510
పి. వి. జీవరత్నం (స్వ)	9200
ఇ. ఆర్. సూనవలన్ (పె.తి.పె.)	5296.

జనరల్, రిజర్వుడుస్థానాలకు ఎన్నికైన గజపతిరెడ్డి, చెంగల్రాయలవారల ప్రస్తుతి శాసనసభలో పట్టులు.

వెంకటకృష్ణశర్మ, ఇ. ఆర్. సూనవలన్ గారలకు డిపాజిట్ పోయింది.

మయూరం [స్వతంత్ర]

ఈ ద్విసభ్య నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు స్వతంత్రఅభ్యర్థులే ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	150988.
పోలైనఓట్లు	167523.

జనరల్ :

కె. ఆర్. సంబంధం (స్వ)	47323.
రంగస్వామిరెడ్డియార్ (కాం)	22176
యస్. పొన్నుస్వామిఅయ్యర్ [స్వ]	17105
కౌతిముత్తు [కమ్యూ]	12251
సాధు శంకరానంద [స్వ]	3649

రిజర్వుడు :

ఎ. వేలు [స్వ]	33216
కె. పిచ్చాయ్ [కాం]	22623
కె. బి. యస్. మణి [పె. తి. పె]	9180

కె. ఆర్ సంబంధం, వేలు, ఎన్నికైనట్లు ప్రకటించారు.

సాధు శంకరానంద, కౌతిముత్తు కె. బి. యస్. మణి డిపాజిట్లు కోల్పోయారు.

గుడియాతం (కాంగ్రెసు)

ఈ ద్విసభ్య నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభ జనరల్ రిజర్వుడు స్థానాలు రెంటికి కాంగ్రెసు అభ్యర్థులే ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	125352
పోలైనఓట్లు	119757

జనరల్ :

ఎ. జె. అరుణాచల మొదలియార్ [కాం]	24118
పి. యస్. రాజగోపాల నాయుడు (స్వ)	18941
జి. కన్నబిరన్ [కమ్యూ]	14820
జి. యస్. ఆచ్చాలుబిగో [జస్టిస్]	11832
యస్. కె. పలనయ్య [స్వ]	6555
ఎ. గోవిందరాజ మొదలియార్ [సో]	5023

రిజర్వుడు :

ఎ. యం. రత్నస్వామి (కాం)	17817
యం. ధనపాల్ (పె. తి. పె.)	10405
పర్యూడిజ్ (స్వ)	4295

ఎ. జె. అరుణాచల మొదలియార్, ఎ. యం. రత్నస్వామి గారలు ఎన్నికైనట్లు ప్రకటించారు.

తిరుపూరు (2 స్థానాలు) ఈ ద్విసభ్య నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభ రిజర్వుడు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి మరిముత్తు, జనరల్ స్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థి యస్. రామలింగం ఎన్నికైనారు.

వివరాలు:

నియోజకవర్గం ఓటర్లు	147299
పోలైనఓట్లు	133240.

రిజర్వుడు :

యం. మరిముత్తు (కాం)	27712
ఆర్. పడయాగం (స్వ)	22865
ఆర్. నారాయణస్వామి (స్వ)	4492
టి. కె. సింగారవేలు (స్వ)	2618
వి. గోవిందన్ (స్వ)	2523
ధర్మలింగం (స్వ)	2368

జనరల్ :

యస్. రామలింగం (కమ్యూ)	24585
ఆర్. స్వామినాథ మెర్చెంట్ (కాం)	23332
ఆర్. గోపాలకృష్ణన్ (స్వ)	12244
యల్. కుప్పుస్వియార్ (స్వ)	4226
యస్. శ్రీనివాసాచారి (హిం. మ. స.)	3195
యం. పి. పటరాజన్ (స్వ)	3080

నారాయణస్వామి, కుప్పుస్వియార్, శ్రీనివాసాచారి, పటరాజన్, సింగారవేలు, గోవిందన్, ధర్మలింగంగారలకు డిపాజిట్ పోయింది.

పుదుక్కోటై (టి. యస్. టి.)

ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసన సభకు తమిళనాడు టాయిలర్స్ పార్టీ అభ్యర్థి వి. కాలకృష్ణన్ ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	81414
పోలైనఓట్లు	48719
వి. కాలకృష్ణన్ (టి.యస్.టి.)	22954
కడేశన్ అంబలగారార్ (కాం)	12756
యస్. వి. శివస్వామి శెట్టియార్ (స్వ)	4864
పలనియాండి (స్వ)	3875
టి. ఆర్. రైద్యనాథ అయ్యర్ (స్వ)	1250
చెల్లని ఓట్లు	20

కడపటి ముగ్గురు అభ్యర్థులకు డిపాజిట్ పోయింది.

పట్టుక్కోటై

ఈ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి నాడు ముత్తుపిళ్లై ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు	81195
పోలైనఓట్లు	40975
నడిముత్తుపిళ్లై (కాం)	21872
మరైముత్తు (సో)	15926
రామస్వామి దేవా (సో)	11577
డి. డి. దాసన్ (స్వ)	2100

కడపటి అభ్యర్థి డిపాజిట్ పోయింది.

[కాంగ్రెసు ఆడుదొరై] [తంజావూరు]

రాష్ట్రశాసనసభకు యీ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుఅభ్యర్థి ఎన్నికైనారు.

వి. నారాయణస్వామి నాయుడు కాంగ్రెసు ఎన్నికైనారు.

వి. నారాయణస్వామి నాయుడు (కాంగ్రెసు)	25907
యస్. ఆర్ పామియప్ప మొదలియార్ [జస్టిస్]	12896
శివసుబ్రహ్మణ్య [యునైటెడ్ (ఫంట్)]	5818
యల్. అనంతరావు భాగవతార్ [స్వ]	1455

ఢిల్లీలో కాంగ్రెసుకు 7 స్థానాలు

న్యూఢిల్లీ, జనవరి 20: ఢిల్లీ శాసన సభకు జరిగిన ఎన్నికలలో ఇంతవరకు 8 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినవి. వాటిలో 7 స్థానాలు కాంగ్రెసుకు లభించినవి. ఒక్కస్థానం మాత్రం స్వతంత్ర అభ్యర్థికి లభించినది. ఆయా నియోజకవర్గాలలో గెలుపొందిన వారు: కోట్లా విఠల్ షా - శ్రీమతి శాంతాబసప్ప (కాం) ఢిల్లీ కాంటన్మెంటు - మేజర్ రాఘవేంద్రసింగ్ (కాం) పార్లమెంటుస్ట్రీట్ - కె. వి. శంకర (కాం) సఫ్దర్ జంగ్ - సర్దార్ దల్ జీత్ సింగ్ (కాం) లాజీపాత్ - ఎస్. దుమి పురాణాకిల్లా నియోజకవర్గం - శ్రీమతి పుష్పాదేవి (కాం) చిత్రసుప్తా కోట్ - శత్రుఘ్న సింగ్ (కాం).

హైద్రాబాదులో మరికొన్ని ఫలితాలు

నర్సాపూరులో కాంగ్రెసు విజయం

హైదరాబాదు, జనవరి 20: మెదక్ జిల్లా నర్సాపూరునియోజకవర్గంనుంచి సంస్థానాన్ని ప్రజాపరిషత్తు కాంగ్రెసు అభ్యర్థి ఎ. రామారెడ్డిగారు ఎన్నికైనారు. అక్కడి పోల్డయిన మొత్తం 50,945.

పోలైనఓట్లు	31,614.
చెల్లని వోట్లు	695.
ఎ. రామారెడ్డి (కాం)	24,265.
భగవాన్‌దాస్ (ప్రో)	6,634.

హుజూర్‌నగర్‌లో రెండు ప్రధానులు

హుజూర్‌నగర్ జరగు ఇంటరియోజకవర్గంలో జనవరి 8, రిజర్వుస్థానాలు రెండూ (ఫంట్ అభ్యర్థులకే పోయాయి.

అక్కడి పోల్డయిన మొత్తం	1,04,636
పోలైనవోట్లు	1,28,418

జనరల్ :- జయసూర్య (ఫంట్) 49,829
కె. నర్సింగరావు (కాం) 11,950
రిజర్వుడు:- టి. బసవయ్యలు (ఫంట్) 42,421
సుమిత్రాదేవి (కాం) 11,488
ఈశ్వరీబాయి (ఫెడ) 7,782
ఫెడరేషన్ అభ్యర్థిని ఇరువురు పోలుపోయింది.

గుల్బర్గా - కాంగ్రెసు

గుల్బర్గాలో కాంగ్రెసు అభ్యర్థి మహమ్మదాలీగారు గెలిచారు. అక్కడి మొత్తం వోట్లు 46,11 పోలైనవోట్లు 15,042.

మహమ్మదాలీ (కాం)	8,773
పదాశివప్ప (సో)	3,777
దత్తాత్రేయ ప్రసాద్ (స్వ)	1,740
హన్మాలాల్ హూరమింగ్ (స్వ)	489
నారాయణనాయిక్కల్లి (హిందూ)	314

మైసూర్ [స్వతంత్ర]

మధిరతాలూకా మైసూరు నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి జె. వెంగ్రరావుగారు ఎన్నికైనట్లు తెలుస్తున్నది. ఇక్కడ 84000 వోట్లు పోలైనవి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బొమ్మకంటి పత్యనారాయణ గారికి 4000 వోట్లు మాత్రం వచ్చినవి. జె. వెంగ్రరావుగారికి 15,500 పైగా వచ్చినవి. పీపిల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థితో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థికి 14 వేలకు పైగా వచ్చినట్లు తెలుస్తున్నది.

వెంగ్రరావుగారు చాలా కాలం మధిరతా

ప్రభుత్వోద్యోగి అరెస్టుకు అనుమతి

హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పు

"సికింద రాబాదు, జనవరి 19:— హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆర్. యస్. నాయక్ గారు ఇవాళ ఒక కేసులో తీర్పు చెబుతూ, ప్రభుత్వోద్యోగి పౌరసైనా ప్రాసిక్యూషన్ చేయవలసివస్తే ప్రభుత్వంవారి వద్దనుంచి పూర్వానుమతి అవసరమని వెల్లడించారు.

అజాగ్రత్తగానూ, అలక్ష్యంగానూ బండినడిపి ఒకానొక పోలీసు మరణానికి కారణమైన చేరుమారోపింపబడిన ఒక రోడ్డు రవాణా శాఖ డ్రైవరు కేసులో ఈ ప్రశ్న అసలు బయలు దేరింది.

తాను ప్రభుత్వోద్యోగినని, కాబట్టి తన ప్రాసిక్యూషనుకు ప్రభుత్వంవారి నుంచి పూర్వానుమతి పొందడం అవసరమనీ నిందితుడు పెట్టుకొన్న మొరను అదిలో ఈ కేసు విచారించిన సల్గాండ మున్సబు-మేజస్ట్రేటు త్రోసి వేశారు.

అటుపిమ్మట నిందితుడు హైకోర్టులో రివిజన్ దరఖాస్తు దాఖలు చేసుకొన్నాడు దానినిగురించి శ్రీయుతులు శ్రీ పత్రాపు, అహ్మద్ అన్సారీగార్ల తో కూడిన డివిజన్ బెంచివారు యథావిధిగా విచారణ జరిపారు. కాని, చివరకు తలకొక విధంగా అభిప్రాయం నిల్లడించారు. అందుమీదట ఇది ప్రధాన న్యాయమూర్తి అఖరు పరిష్కారానికి వచ్చింది.

ప్రకటన

బేతంచెర్లలో (కర్నూల్ జిల్లా) మా ఆంధ్ర దైనిక, పచిత్రవార భారతి మాసపత్రికలను వారి స్వంతభాధ్యతపై విక్రయించుటకు శ్రీ S. కృష్ణారెడ్డి గారి స్థానే శ్రీ B నరసరాజు గారిని (బి. రామరాజుగారి కొమారుడు) 20-1-1952 నుండి మా ఏజంటుగా నియమించడమైనది.

మేనేజరు. ఆంధ్రపత్రిక.

"బ్రాహ్మీ టేబ్లెట్సు"
కర్ణ, మూగ, ముద్దమాట, హీనస్వరం, మూర్ఛ, హిస్టీరియా, పెరి, విడ్రోలేమి, నరాల బలహీనతలు, జ్ఞాపకశక్తి, బుద్ధిబలమానోపగము విద్యార్థి, వర్తక, ఉద్యోగులకు అమృతోపమానమైనది. 80 టేబ్లెట్సు, రోగులకు వుచితముగా 5-0-0. అలీగా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

శుద్ధమైన ఉన్నిబ్లాంకెట్
రు 5/- లు మాత్రమే.
మా క్రొత్త స్కీము వ్యాప్తిపరచుటకు "ఇండియా" తయారైన పూర్తి నిజ ఉన్ని బ్లాంకెట్లు అమ్మబడుచున్నవి. స్టాకులు మితముగా ఉన్నవి. ఒకొక్కనికి రెండు బ్లాంకెట్లకంటె ఎక్కువ సంపబడవు. ఆలస్యంగా కలుగకుండ వెంటనే వ్రాయండి.
French Supply Corporation
No. 1518, Delhi.

ఇస్మాలియ నగరాక్రమణకు బ్రిటిష్ సేనల సన్నాహాలు

సూయజ్ ప్రాంతంలో విపత్కర పరిస్థితి

ఇస్మాలియా, జనవరి 19: శేషపటిలోజున బ్రిటిష్ సైన్యాలు ఇస్మాలియా నగరంలో కొంతిభాగాన్ని ఆక్రమించుకోవడమేగాక నగరంఅంతటా గస్తీ దర్శనాలు కూడా జరుపుతామని, ఇందుకు కారణం ఇవ్వాళ్ళ ఈజిప్షియన్లకు, బ్రిటిష్ సేనలకు మధ్య జరిగిన తుపాకీయుద్ధమేనని జనరల్ ఎర్స్కిన్ చెప్పారని వార్తలు వచ్చినవి.

ఇస్మాలియా ప్రాంతంలో ఉన్న నుంచినీటి కాలువమీద వంతెనను పగలగొట్టడానికి ఈజిప్షియన్లు బాంబునిరిన కారణంగా ఈ యుద్ధం ప్రారంభమయింది. బ్రిటిషువారు సాయుధ శకటాలతో సహా యుద్ధంలోదూకారు. అయినా యీ యుద్ధంలో ఒక బ్రిటిష్ సైనికుడు చనిపోయినట్లు, ముగ్గురు గాయపడినట్లు తెలుస్తున్నది. వీరుగాక రాయల్ విమానబలంతాలూకు బైమానికులు మరోముగ్గురుగూడా గాయపడినట్లు వార్తలువస్తున్నాయి కాని, ఇవి ఇంకా ధృవపడలేదు.

ఈజిప్షుపోలీసులు పరిస్థితిని చక్కబరచడానికి రాగా బ్రిటిష్ వారు కాల్పులు సాగించడం మానుకున్నారు. అసలు ఈజిప్షుపోలీసు ఉద్యోగులను బ్రిటిష్ వారు అరెస్టు చేస్తున్నారు. మూడురోజులక్రిందట టెల్ ఎల్ బీర్ వద్ద ఈజిప్షు పోలీసు ప్రధానాధికారి మేజర్ జనరల్ మహమ్మద్ అబుల్లా రేఫ్‌ను బ్రిటిష్‌వారు అరెస్టు చేసారు. ఇవ్వాళ్ళ ఆయన్ను వదలి పెట్టారు గాని, ఇంకా చాలామంది పోలీసులను ఉద్యోగులను వదిలి పెట్టకుండా బంధించి వుంచారు. ఇట్టివారు దాదాపుగా వందమంది వున్నారని, వారిని వంటనే వదలవలసిందని ఈజిప్షు నిన్న బ్రిటిష్ సేనల అధిపతి జనరల్ ఎర్స్కిన్‌ను కోరింది. వీరిని అరెస్టుచేసే నందుకు అధిక్షేపణకూడా తెల్పింది.

పోర్టు సెయిడ్‌లో బ్రిటిష్ సేనల హంగామా

పోర్టు సెయిడ్ ప్రాంతంలో సమరంలోవున్న బ్రిటిష్ యుద్ధనౌక 'లీవర్ పూల్' నుంచి చెడు అన్న వాటిని పాటించకుండా ఆ రేవు పట్టణంమీద కాల్పులు సాగించిందని వాఫ్ద్ పార్టీ పత్రిక 'ఎల్ మిస్రే' వ్రాసింది. ఈజిప్షు కమాండోలు పోర్టు సెయిడ్‌లోవున్న బ్రిటిషు సైన్యాల స్థావరాలను పట్టుకోమాడగా, బ్రిటిషు సేనలు అడ్డుతగిలి యుద్ధానికి తలపడ్డాయి. ఈ యుద్ధంలో బ్రిటిషువారు అపార నష్టాన్ని పొందినట్లు ఎల్ మిస్రే వ్రాస్తున్నది. ఎంతమంది చనిపోయారో, ఎంతమంది గాయపడ్డారో తెలియజెప్పడానికి వీలులేనంత ఎక్కువగా బ్రిటిషువారు నష్టాలకు గురిఅయినవారని ఈ పత్రిక ప్రకటించింది.

బ్రిటిషువారు పోర్టు సెయిడ్ లో ఈ ఈజిప్షియన్ కమాండోలను ఎదుర్కొనడానికి టాంకులతోను, సాయుధ శకటాలతోను, జైర్ లెస్ మోటార్లతోను వచ్చారు. కమాండోలు వీరిని ఎదుర్కొని గట్టిగా యుద్ధంచేశారు. బ్రిటిష్‌వారైతే, తాము ఎంతగా నష్టపడింది చెప్పడంలేదుగాని, కమాండోలుమాత్రం తాము 86 మంది సైనికులను చంపినట్లు, 68 మందిని గాయపరచినట్లు చెబుతున్నారు.

ఈ యుద్ధం కొంతసేపు జరిగిన తర్వాత బ్రిటిషువారు ఈజిప్షు పోలీసులను విలిచి, వారికి ఈ సంగతి తెలియజెప్పారు. వారు వచ్చి శాంతిని నెలకొల్పారు. నిన్నరాత్రి 11 గంటల నుంచి పోర్టుసెయిడ్ శాంతిగావుంది. ఇంతకీ "లీవర్ పూల్" యుద్ధనౌక సాగించిందని ఈజిప్షువారు అనగా, బ్రిటిషువారు అదికౌల్పులు సాగించలేదని వాదిస్తున్నారు.

సూయజ్ కాలువ ప్రాంతంలో ఎంతమంది బ్రిటిషువారు సమరూతున్నారు అనే విషయంలో గూడా బ్రిటిషువారి లెక్కలకు ఈజిప్షు పత్రికలు ఇచ్చే జాబితాలకు చాలా తేడా వుంటున్నది. ఈజిప్షు 1936 సంధిని రద్దుచేసిన అనంతరం నుంచి ఇంతవరకు ఇద్దగు బ్రిటిష్ సైనికులు చనిపోయారని, 86 గురు గాయపడ్డారని బ్రిటిష్‌వారు అంటున్నారు. కాని ఈజిప్షు పత్రికల లెక్కల ప్రకారం ఆ రోజునుంచి ఈ రోజువరకు చాలామంది బ్రిటిష్ సైనికులు నష్టం అవుతున్నట్లు వ్యక్తం అవుతున్నది. ఈ పత్రికల లెక్క ప్రకారం డిశెంబరు 24 వ తేదీనాడు 7 గురు బ్రిటిష్ సైనికులు, డిశెంబరు 26 వ తేదీనాడు 8 మంది బ్రిటిష్ సైనికులు, డిశెంబరు 28వ తేదీనాడు 10 మంది బ్రిటిష్ సైనికులు ఈవిధంగా బ్రిటిష్ సైన్యం నష్టంపొందుతున్నది. 'బలాగ్' అనే ఒకపత్రిక ప్రకటించిన వార్తల ప్రకారం జనవరి 3 వ తేదీనాటికే 120 మంది దాకా బ్రిటిష్ సైనికులు నష్టపైపోయారు. బ్రిటిష్ సిగ్నల్ కేంద్రం మీద ఈజిప్షియన్ కమాండోలు జరిపిన దాడికి ఫలితంగా ఇది జరిగింది.

పోతే ఇక బ్రిటన్ తనచేతుల్లోపడిన ఈజిప్షువారిని నానాకష్టాలు పెడుతున్నది. ఈవిధంగా ఈజిప్షు దేశభక్తులను హింసించడాన్ని అధిక్షేపిస్తూ ఈజిప్షు బ్రిటనుకు నేడొక ఉత్తరాన్ని అందజేసింది.

వాఫ్ద్‌పార్టీ సభ్యుని సూచన

కెయిరో, జనవరి 15: వాఫ్‌పార్టీ పార్లమెంటు సభ్యుడు ఎల్. పయిద్ మద్ జూల్ ఈజిప్షు బ్రిటన్‌తో అన్ని సంబంధాలను త్రెంచుకోవాలని కోరుతూ ఒక బిల్లును ఈజిప్షు పార్లమెంటులో ప్రతిపాదించడానికి సన్నద్ధులవుతున్నారు.

బ్రిటన్ అనేక ఉపాయాలద్వారా ఈజిప్షును ఆక్రమించుకొని ఉంటూ వచ్చింది. ఒకప్పుడు రాజును రక్షించడం, మరొకప్పుడు విదేశీయులను రక్షించడం, ఇంకో అప్పుడు అల్పసంఖ్యాకులను రక్షించడం ఇప్పుడు సూయజ్ కాలువను రక్షించడం, ఈ విధంగా ఏదో ఒకటి రక్షించడం పేరు మీదుగా ఈ దేశంలో సైన్యాలను నిలుపుతూ వస్తున్నది. ఈ చరిత్ర అంతా బ్రిటన్ యెడల దుష్టభావాలతో పని చేస్తున్నదో స్పష్టంగా వ్యక్తంచేస్తూనే వున్నది అని ఈ బిల్లు పీఠికలో అయన వ్రాసారు.

ఇండోచైనా వీట్‌మిన్ దళాలపై ఫ్రెంచి విమానాల దాడి

సైగాన్, జనవరి 19: బాక్ కాన్ ప్రాంతంలో, ఇండో చైనా విట్‌మిన్ సేనలకు, చైనానుంచి వస్తున్న ఒక పెద్ద సరఫరా దళాన్ని ఫ్రెంచి బాంబర్లు విచ్ఛిన్నం చేసినట్లు ఒక ఫ్రెంచి అధికార ప్రకటన తెలుపుతోంది. ఈ సరఫరాలు నానింగ్ రాష్ట్ర రాజధాని క్వాంగ్సే నుంచి వస్తున్నాయ్.

నిన్న ఉదయం నుంచి హానాయ్‌కి 37 మైళ్ళ సైరుతిగా భీభత్సకరమైన సంగ్రామం జరుగుతోంది. ఫ్రెంచి సేనలు ఈ ప్రాంతంలో టాంకులు, హావిట్జర్లు, భారీఫిరంగులు, బాంబర్లు ప్రయోగించుతున్నారు. టాన్‌పాంగ్ జిల్లా ఆగ్నేయ ప్రాంతాన్ని ఆక్రమించివున్న విట్‌మిన్ విప్లవ కౌంసిల్‌పైన కూడా తీవ్రమైన దాడి జరుగుతోంది. ఇక్కడి విట్‌మిన్ విప్లవ కౌంసిలు దొర్రవది పొడుగునా పిరంగి పేలలనూ, విమానాలనూ ఉపయోగించుతున్నారు.

ఎడ్గార్ ఫారే మంత్రివర్గంలో చేరటానికి ఫ్రెంచి సోషలిస్టుల నిరాకరణ

పారిస్, జనవరి 19: ఎడ్గార్ ఫారే స్థాపించనున్న కూటమి ప్రభుత్వంలో తాము చేరకూడదని ఫ్రెంచి సోషలిస్టులు నిర్ణయించుకొన్నారు. సోషలిస్టు పార్టీ సెంటరీబోర్డు ఈ వేళ యీ నిర్ణయం చేసింది.

మంత్రివర్గాన్ని నిర్మించవలసిందిగా ఫారేను పారిస్ మొంటు మొన్నటి బుధవారం ఆహ్వానించింది. అనాటినుంచీ ఆయన ప్రయత్నించుతూ వేపున్నాడు. పారే రాడికల్ పార్టీకి చెందినవాడు. వయస్సు 43 సంవత్సరాలు.

స్వతంత్రులు, కన్సర్వేటివ్‌లు, పెజంట్సుపార్టీ, రాడికల్స్, కాథలిక్కులు, రిపబ్లికన్లు వగైరా వర్గాలతో ఫారే ప్రభుత్వాన్ని యేర్పాటు చేయబోతున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము

ప్రాంతీయ భాషలు

శ్రీ పులిజాల హనుమంతరావు (ఆంధ్రసారస్వతి పరిషత్తు ప్రధాన కార్యదర్శి)

హైదరాబాదు రాష్ట్రమునకు ప్రాంతములోని ప్రజల భాషలు వందల సంవత్సరములనుండి రాజాదరమును కోలుపోయినవి. ఇక్కడి ప్రాంతీయ భాషలను తుడిచిపెట్టవలెనన్న ఉద్దేశ్యముతో ఇక్కడి ఏక వ్యక్తి ప్రభుత్వము సుమారు నలుబది సంవత్సరాల నుండి కృషి చేసినది. అట్టి ప్రయత్నములకు నాందిగా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్భవించినది. ఉస్మానియా యూనివర్సిటీపై ప్రజలు చేలించిన కోట్లకొలది రూప్యములను వారి ప్రాథమిక విద్యావసరములపైనా గమనించకుండ నిరంకుశ ప్రభుత్వము ఖర్చు పెట్టినది. తమ భాషా సాంప్రదాయ రక్షణకు ఇక్కడి సారస్వతి సంస్థలు ఉద్భవిల్లి కృషి చేయడము మొదలు పెట్టినవి. ఇన్నిటి భాషలను, రాజకీయ పుహుక్కులను తుడిచిపెట్టవలెనని ఎంతి దీక్షతో నిరంకుశ ప్రభుత్వము పనిచేసి యుండెనో అంతటి దీక్షతోనూ ఇక్కడి ప్రజలు ఆ ఉద్దేశ్యాన్ని తుడిచిపెట్ట ప్రయత్నించి కృతకృత్యులైరి.

పరిపాలనావిధానమున మార్పులు కలిగినను ఇన్నిటి భాషలపట్ల ప్రభుత్వాదరణ నెప్పుడదినంతగా సిద్ధించ లేదు. ఇన్నిటి ప్రాంతీయ పరిపాలనాసంప్రదాయములను నిలబెట్టవలెనన్న దీక్షతో ఒక మూలా ఆపని చేయడము మొదలు పెట్టినది. ఇక్కడి ప్రాంతీయ భాషలను అణచుటకు ఉపయోగించుచుండిన ఉర్దూను పారవైచి హిందీ, హిందూస్తానీ యను భాషను ఆయుధముగ ఉపయోగించడము అట్టి మూలా మొదలు పెట్టినది. ఇక్కడి ప్రాంతీయ భాషలు వందల సంవత్సరముల నుండి పోషింప బడలేదన్న విషయము తోచక పోయెను. హిందీ హిందూస్తానీ భాషాపోషణ తమ దేశభక్తికి తార్కాణముగా ఉపయోగించుచు ప్రాంతీయ భాషలను యథాస్థితిలోనుంచుటకు ప్రయత్నములు సాగినవి. 'పోలీసు ఆక్షను' నుండి ఇప్పటివరకు లక్షోపాతిక వేలకు పైచిలుకు హిందీ హిందూస్తాని భాషాసంస్థలకు ప్రభుత్వ కోశము విరాళము లిచ్చినది. ప్రాంతీయ భాషలకు ఈ మూడు సంవత్సరములలో పది పన్నెండు వేలకు మించని సహాయము లభించినలభించియుండును. ఇది ప్రస్తుత ప్రభుత్వపు ప్రాంతీయ భాషాపోషణ. ఉన్నతి పాఠశాలలలోను, జిల్లా కచ్చేరీలవరకు ప్రభుత్వ వ్యవహారములలోను ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టుట తోడి రాష్ట్రములలో ఆ విధానము ఉండుటచే చేయబడినదనియే చెప్పవలసి యున్నది. కాని ఈ విధానమును పట్టుదలతో చక్కగా ప్రవేశపెట్టినట్లు కానరాదు.

ప్రాంతీయ భాషలకు ఉస్మానియా యూనివర్సిటీలో స్థానము కల్పించుటకు ఆంధ్ర సారస్వతి పరిషత్తు పడిన పాట్లు ప్రజలకు తెలియనియే యున్నది. అందులో సగము గెలుపు కలిగినది. ఉస్మానియా యూనివర్సిటీ యాజమాన్యము ప్రాంతీయ భాషలలో కాలేజీలు పెట్టేంతమని ప్రకటన చేయబడినది. తిరిగి గత సంవత్సరములో వల్సిన పరిషత్తు రాయబార వర్గానికి 1952 జూలైనుంచి ప్రాంతీయ భాషలలో అర్టు కాలేజీలు పెట్టేంతమని వాగ్దానము చేసియుండిరి. పాఠ్యపుస్తకములు సిద్ధము చేయుచున్నామని వాటిని చూడవలసినదిగా పరిషత్తు రాయబార వర్గమునకు వాయకత్వము వహించిన ఆంధ్రపితామహ శ్రీ హనుమంతరావు పంతులు గారిని కోరియుండిరి. కాని అట్టి అనుష్ఠానమును తిలకించుభాగ్యము శ్రీ పంతులు గారికిగాని, దేశీయులకు కాని కలుగలేదు.

ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలనా విభాగపు పాలనీలపైన విశ్వాసము సన్నగిలుచున్నదని, భారత ప్రభుత్వాన్యాయులు హైదరాబాదు వచ్చినప్పుడు, ఆంధ్రసారస్వతి పరిషత్తు ఒక మెమొరాండము అయనకు అర్పించి యుండెను. యూనివర్సిటీ విద్యావిధానమున ప్రాంతీయ భాషల స్థానమును భారత ప్రభుత్వాన్యాయులు శ్రీ రాజేంద్రప్రసాదుగారు స్పష్టముగా చెప్పిరి. వారి ప్రవచనము ఊరట కల్గించినది. హిందీ పేరుతో పూర్వపు సంప్రదాయములను నెలకొల్పువారికి అందు పైన ఆగ్రహము కలిగినది. గూడుపుఠాణీ జరిగినది. సైజాంగారి మూడు కోట్లగూపాయిల అగడ్త పృచ్ఛించబడినది.

హైదరాబాదు రాష్ట్రమున భాషా ఉద్యమము మీ చేతి రాజకీయపు చైతన్యమునకు పునాది యన్న విషయమును ప్రభుత్వము దృష్టికి తెచ్చుకొని వ్యవహరించుగాక: తెలంగాణా ప్రజలు తమ తెనుగుభాషా విరిగీతికల అలాపనలో తమ సర్వస్వమును ఒడ్డుదురన్న విషయమును చెప్పవలసి యున్నదా? ఇప్పటి ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము ఈ గూడుపుఠాణీ దారుల పన్నాగములో తలలూగ్రవడదని హామీ నిస్తున్నాము.

ఉస్మానియా యూనివర్సిటీ యొక్క ఈ మూడు సంవత్సరముల పరిపాలనా విధానమును పరిశీలింపజేయించి ప్రజల ఆందోళనను తొలగించవలసి యున్నది, అణచి పెట్టబడిన ప్రాంతీయ భాషల పెంపుకై ప్రప్రథమ స్థానము నొసగి ప్రజావిశ్వాసమును మాకగొనుటకు యత్నించుము గాక!

ఎగ్మూరు నాటకసంఘ రజతోత్సవం

ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ ప్రసంగం

మద్రాసు, జనవరి 20: భారత బలకు, జీవితానికి సంబంధించిన భిన్న దృక్పథాలు చూపించే కొన్ని రచనలు రాబాలనీ, భారత జాతి చరిత్ర గాథలు సంఘంలోని విద్యార్థులను వివిధ కులాలమధ్య విద్వేషాన్ని రేకెత్తించే కక్షల్ని ఖండించి పక్షపాతాల్ని తయారుచేసే నాటకాలు ఇప్పుడు కావలసి ఉన్నదని న్యూజియం థియేటర్లో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాకాల వెంకట రాజమన్నారుగారు ఇవాళ ఉదయం ఎగ్మూర్ నాటకసంఘ రజతోత్సవాలకు ప్రారంభిస్తూ చెప్పారు.

సంఘాధ్యక్షులు డా॥ యు. కృష్ణారావుగారు సంఘం 25 ఏండ్లుగా చేసిన కళాసేవమగూర్చి ప్రస్తావించారు.

రాజమన్నారుగారు తొలుత కృష్ణారావుగారు ఎన్నికైనందుకు అభినందించారు. తిర్వాతి రాజమన్నారుగారు ఇలా చెప్పారు. నాటకకళ జాతిని ఉత్తేజ పరచడానికి చాలా ప్రధానమైన ఉపకరణం. నాటకాలు జాతి జీవనాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి. లేకపోతే నాటకరంగం సైతం వ్యర్థమవుతుంది. జాతి సంప్రదాయాలు, ఆచారాలు, ఆదర్శాలు వీటన్నిటినీ చక్కగా చిత్రించవచ్చు. భూత భవిష్యత్తు వర్తమానానికి సంబంధించిన జాతి జీవన పోకడలను ప్రదర్శించవచ్చు. దేశంలో జరిగే సంఘటనలు మహాత్ముల జీవితచరిత్రలు, పురాణాలు, కట్టుకథలు, నాటకరంగానికి చక్కని జీవాన్ని పుష్టిని ఇవ్వగలవు. నూతన దృక్పథం నుంచి వీటిని ప్రదర్శింపవచ్చు. ఈ జీవన సమస్యలను, ప్రచారసాధనంగా గాక అందులోని గుణపాఠాన్ని గ్రహించేటట్లుగా ఉండాలి. నాటకాలంటే ప్రజలకు హెచ్చు ఆసక్తిని కలుగజెయ్యాలి. రంగపోషణ వేషధారణ, దీపాలు దీపకాంతులు వీటన్నిటినీ చక్కగా తీర్చిదిద్దాలి."

బాలసుబ్రహ్మణ్యంగారి అభినందనాలతో సభ ముగిసింది.

కడపజిల్లాలో ఎన్నికల ప్రచారం

కడప, జనవరి 20: ఈ జిల్లాలో ఒక్క రాజంపేట తాలూకా మినహా, మిగతా అన్నిప్రాంతాలలో 21వ తేదీన పోలింగు జరుగుతుంది. రాజంపేట తాలూకాలో 25 న జరుగుతుంది.

ఎన్నికల ముమ్మరం సమీపిస్తున్న కొలదీ, వివిధపార్టీల ప్రచారం ఉధృతమౌతోంది. సభ జరగనిరోజంటూ లేదు. కమ్యూనిస్టుపార్టీ బుర్రకథలు, కాంగ్రెసు పార్టీవారి హరికథలు జనాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రచార శకటాలకు శబ్దవిస్తరణ యంత్రాలు యేర్పరచి తిప్పుతున్నారు. ఈ రణగొణధ్వని చిరాకు కల్గించినా అర్థరులలోనూ కొంత అనందం లేకపోలేదు. ఎన్నికల్లో పోటీచేస్తున్న భిన్నపార్టీల తాలూకు ప్రచారశకటాలు మెన్నా తిలవనితిలంపుగా ఒక జనసమ్మర్దంగల వీధిలో కలుసుకోవడం తటస్థించింది. యింకేముంది. ఆయా పార్టీ ప్రచారకుల వివాదాలతో దిక్కులు మార్మోగాయి. అక్కడ బ్రహ్మాండమైన జనసమూహం చేరింది. పోలీసు హెడ్ కాన్‌స్టేబిల్ రాకపోకలకు ఆటంకం తొలగించేందుకు శోక్యం కలిగించుకొనే దాక జనం కదలలేదు. ఆయాప్రాంతాలలో జరిగే ఎన్నికల సభలకు జనం విశేషంగా వస్తున్నారు.

లక్కిరెడ్డిపల్లి శిక్కాసభా కడప తాలూకాలో 81734 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 39426 మంది స్త్రీలు. కడప మున్సిపాలిటీలో నే 7879 పురుషఓటర్లు, 7915 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు.

తాలూకాలో 57 పోలింగు కేంద్రాలు, 140 పోలింగు బూతులున్నాయి. ఈతాలూకాలో ఎన్నికలు నిర్వహించడానికి 731 మంది ప్రభుత్వోద్యోగులు నియమింపబడ్డారు.

కడప అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేస్తున్న అభ్యర్థులు: గాజులపల్లి వీరభద్రరావు (లీడ ప్రజాపార్టీ), టి. పెద్దిరెడ్డి (కమ్యూనిస్టు), కె. కోటిరెడ్డి (కాం), ముండ్లి వీరారెడ్డి (కె. యం. పి.), పి. శేషయ్యశెట్టి (స్వతంత్ర), వీరభద్రరావుగారు ఆయుర్వేద డాక్టరు చాలా కాలం కాంగ్రెసులోఉన్నారు. కాంగ్రెసు వదలిపెట్టి యిప్పుడు లీడ (ప్రజలపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఈయనవయస్సు 60సంవత్సరాలు.

జి. పెద్దిరెడ్డి అలంఖానపల్లి గ్రామస్థుడు.

కోటిరెడ్డి న్యాయవాది. ప్రస్తుతం అసెంబ్లీసభ్యులు. జిల్లాలో సుప్రసిద్ధ కాంగ్రెసువాది. ప్రకాశంగారి ప్రభుత్వంలో మద్యనిషేధశాఖమంత్రి.

వీరారెడ్డి నాన్‌గజెటెడ్ ఉద్యోగి. నామినేషనపత్రాలు చేసేరోజుఉదయం ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు.

పి. శేషయ్యశెట్టి 20 యేండ్లుగా కడప మునిసిపల్ చైర్మన్. పట్టణంలో బీదసాదలోనూ, ముఖ్యంగా ముస్లిం ప్రజలలోనూ పలుకుబడిఉన్నది.

వీరిలో ఎవరు నెగ్గుతారో ఊహించలేనంతగా పోటీలేదు. కాని కాంగ్రెసు, ప్రజాపార్టీ, స్వతంత్ర అభ్యర్థుల మధ్యమాత్రం పోటీతీవ్రంగా ఉంటుంది.

ఎన్నికలలో మద్రాస్ మంత్రుల ఓటమి

అజయ్‌కుమార్ ఘోష్ వ్యాఖ్య

కాలికట్, జనవరి 19: "ఇప్పటి ఎన్నికలలో కొందరు మద్రాసు మంత్రులు విగిపోయారు. అందువల్ల మద్రాసు మంత్రివర్గం రాజీనామా చమర్పించాలి. అంతేకాక ఎన్నికలు సమాప్తమైన వెంటనే కొత్త శాసనసభ సమావేశపరచి, మరొక ప్రభుత్వం ఏర్పడడానికి అవకాశంకల్పించాలి" అని ఇండియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ ఈ రోజున సూచించారు.

ఆయనఇంకా ఇలా ప్రకటించారు:- మద్రాసులో కాంగ్రెస్ అగ్రనాయకులు ఎన్నికలలో ఓటమిపొందారు. ప్రజలను దగాచేయడానికిగాను కాంగ్రెసువారు ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ఇంకా కారాగారాలలో బంధించి ఉంచడానికి, లోకడ మరోలు పై విడుదలచేయబడిన వారిని తిరిగి నిర్బంధించడానికి కొత్త పన్నులు పన్నుతున్నారు."

కాంగ్రెస్‌లో చేరిన దురాశాపరులు

కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ ప్రకటన

పేరత్, జనవరి 19: "కొంతమంది అవకాశవాదులు, దురాశాపరులు కాంగ్రెసులోనికి ప్రవేశించారు. వీరిని తొలగించడానికి కృషి సాగుతున్నది. ఇట్టి అవకాశవాదులందరూ తొలగింపబడితే నేను నిశ్చయంగా చెప్పగలను" అని కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు పండిత నెహ్రూగారు ఇక్కడి ఒక ఎన్నికల సభలో ఉపన్యసిస్తూ ప్రకటించారు.

నెహ్రూ తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:-"నిర్మాణాత్మకమైన పరిపాలనమును కాంగ్రెస్ సాగించాలని చరిత్ర ఘోషిస్తున్నది. దేశం కోరినంతకాలం కాంగ్రెసు తన విధులను నిర్వర్తిస్తూ వుంటుంది. కేరళాగతి పునరుద్ధారణ విషయమున గత నాలుగు సంవత్సరాల్లో కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన పనులు అమలితమైనవి. కాంగ్రెసుసాధించిన కార్యాలకు నేను సిగ్గుపడడం లేదు. ఇట్టి కార్యాలు సాధించినందుకు మనము గర్వించదగును. భారతదేశంలో వేలకొలది శరణార్థగత పట్టణాలు యేర్పడి చిలపిల్లలని నేను వాంఛిస్తున్నాను. ఇప్పుడు మనకు జాతీయైక్యం అవసరము. మతసంస్థలు ఈ జాతీయైక్యతకు ఉపద్రవ కారులుగా వున్నవి. భారతి జాతి నిలవాలంటే జాతీయతా వినాశకరములైన ఈ మతశక్తులను నిర్మూలించాలి."

బ్రిటనుకు అమెరికా నుంచి 10 లక్షల టన్నుల ఉక్కు

వాషింగ్‌టన్, జనవరి 19: అమెరికా, బ్రిటనుకు 10 లక్షల టన్నుల ఉక్కును యివ్వటానికి అంగీకరించినట్లు, చర్చిల్ ట్రూమాన్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఇందు మించబడలె, బ్రిటన్, అమెరికాకు 21,000 టన్నుల అల్యూమినియం, 20,000 టన్నులటిన్నూ యివ్వటానికి అంగీకరించింది. ఇందువల్ల బ్రిటనుకుగల పారసైనిక అవసరాలన్ని తీరగలవనీ, బ్రిటనుమీద ఆధారపడివున్న యితర దేశాల అవసరాలు కూడా తీరగలవనీ ఆ ప్రకటనలో వుంది.

లండన్‌కు చర్చిల్ తిరుగుప్రయాణం

వాషింగ్టన్, జనవరి 19: చర్చిల్ యీ వేళ రైలులో బయలుదేరి న్యూయార్క్ వెళ్ళారు. న్యూయార్క్‌లో ప్రసిద్ధ రాజకీయవేత్త బెర్నార్డ్ బరూక్ అతిథిగా కొద్దిరోజులు గడుపుతారు. అనంతరం మంగళవారం వాడు రాత్రి 'క్వీన్ మేరీ' ఓడలో బయలుదేరి ఇంగ్లండుకు వెళ్ళిపోతారు.

న్యూయార్కుకు బయలుదేరే ముందు చర్చిల్, కొరియాలో పోరాడి వచ్చిన ఒక అమెరికన్ సైనికదళాన్ని కలుసుకొని వారిని అభినందించారు.

ఉత్తర అట్లాంటిక్ సర్వసేనానిగా అమెరికన్ అడ్మిరల్ నియామకానికి చర్చిల్ అంగీకారం

వాషింగ్‌టన్, జనవరి 19: గతరాత్రి చర్చిల్-ట్రూమన్ సమావేశం ముగిసిన అనంతరం వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన విడుదలయింది. ఉత్తర అట్లాంటిక్ సముద్రప్రాంత సర్వసేనానిగా ఒక అమెరికన్ అడ్మిరల్‌ను నియమించటానికి చర్చిల్ అంగీకరించినట్లు ఆ ప్రకటన.

ఇంతేకాక బ్రిటిషు హోమ్ కమాండును విస్తృతపరచే విషయంలోకూడా మరికొన్ని అంశాలపైన చర్చిల్-ట్రూమన్లకు యిష్టాయిష్టాలు అంగీకారం కుదిరినట్లూ వాటిని, ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంఘానికి సిఫారసు చెయ్యబోతున్నట్లూ ప్రకటించారు.

సీట్లే, జనవరి 19: కొరియానుంచి వాషింగ్టనుకు 48 సైనికులను తీసుకుపోతున్న విమానం ఒకటి ఈ వేళ ఉదయము బ్రిటిష్ కొలంబియా తీరంలో సముద్రంలో కూలిపోయింది. 7 గురు మాత్రం రక్షింపబడ్డారు.

తెణుకులో సోషలిస్టు ఉపసంహరణ

తెణుకు నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న వారిలో, సోషలిస్టు అభ్యర్థి యార్లగడ్డి వరసింహారావుగారు పోటీనుండి విరమించుకొన్నట్లు, పార్టీ నాయకుడు మద్దూరి అన్నపూర్ణయ్యగారు తెలుపుతున్నారు.

అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 19: ఇండియాలో త్వరలో అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనం జరుగనున్నది. ఆ సందర్భంలో జనవరి 21, ఫిబ్రవరి 24 తేదీలమధ్య ఏదో ఒకవారంలో అధికంగా సుమారు పది దేశాలు ప్రదర్శింపజాలనికి వార్తాపత్రికలకు అనుమతి ఇవ్వజానికి భారత ప్రభుత్వం నిశ్చయించినది.

అ. భా. మహిళా మహాసభ స్థాయి సంఘ సమావేశం

సికింద్రాబాదు, జనవరి 19: అఖిల భారత మహిళా మహాసభ స్థాయి సంఘం హైదరాబాదులో ఫిబ్రవరి 6వ తేదీ నుండి 7వ తేదీ వరకూ సమావేశం కానున్నది. మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి హన్నా సేన్‌గారి గౌరవ నేతృత్వంలో సుమారు యింకా చాలా మంది మహిళాభ్యుదయ కార్యకారులు వచ్చి యీ సమావేశంలో పాల్గ

తిరుపతి ఎన్నికల సభలో గల్లంతు

కాంగ్రెస్ అభ్యర్థిని చేతులమీద చేరవేయ వలసి వచ్చిందట

తిరుపతి, జనవరి 18: చంద్రగిరి డివిజన్ నుంచి పోటీచేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికలలో గెలిచినట్లయితే తమ పార్టీలు అనుసరించదలచిన కార్యక్రమాలేవో వివరించేందుకు అవకాశ మివ్వడానికి గాను చిత్తూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ వారు యేర్పాటు చేసినసభ గల్లంతుతో ముగిసింది.

కాంగ్రెసు అభ్యర్థిని చేతుల మీద కురక్షిత ప్రాంతానికి చేరవేయవలసి వచ్చింది.

గోవింద రాజస్వామి పుష్కరిణి గట్టున యీ సభ యేర్పాటు చేయబడింది. మొదటగా శ్రీ. యం. పి. పార్టీ అభ్యర్థి యం. కృష్ణమాచారి గారు, తమ పార్టీ కార్యక్రమాన్ని గురించి మాట్లాడారు. తరువాత, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ. ఆదికేశవులు కాంగ్రెసు ప్రభుత్వపరిపాలనకార్యక్రమాన్ని, రాబోవు పథకాలనుగురించి వివరించారు.

ఆతరువాత కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి వి. దశరథరావు ఉపన్యాసం ప్రారంభించాడు. పదునిమిషాలైనా కాలేదు. సభలో జనం అయ్యా అధిక ప్రసంగం వద్దు. మీరు మీపార్టీ కార్యక్రమాన్ని గురించి చెప్పండి అని కేకలు వేయడం మొదలెట్టారు. ఈకేకలే క్రమేణా గల్లంతుగా మారింది. కొద్ది నిముషాలు యేర్పాటు, విద్యుద్దీపాలు అన్నీ భగ్నమైనాయి. జనం అదుపు తప్పింది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తాలూకుబాబు ఆయనను తమ చేతులమీద జయకరం తీసుకుని వెళ్ళారు. సభ ఆకస్మికంగా గల్లంతుతో పరిసమాప్తి అయింది. జనం లో కొందరు కమ్యూనిస్టుపార్టీ నినాదాలు చేసుకొంటూ వెళ్లారు.

తిరుపతి మునిసిపల్ ఉప ఎన్నిక

శ్రీ యస్. పి. నారాయణ స్వామి గెలుపు

తిరుపతి, జనవరి 18: ఈ మునిసిపాలిటీ 11 వ వార్డులో నిన్న జరిగిన ఉపఎన్నికలలో, యస్. పి. నారాయణస్వామిగారు కౌన్సిలర్ గా ఎన్నికైనారు. వీరిలో యస్. నారాయణస్వామి, పి. శివరామయ్య గారలు పోటీచేశారు. పోలైన ఓట్లలో 8 వ వంతుగూడా రానందున శివరామయ్య గారికి డిపాజిటు గూడా పోయింది.

[illegible] కౌన్సిలరుకు బదులు, ఎన్నిక [illegible] ఒక అభ్యర్థికి ఓటాయించిన [illegible] కౌన్సిలరు ఒకటే ఉంది. లెఖ్ఖ [illegible] ఒక బాలెట్ కాగితం [illegible] లేదు. (స్వ. వి.)

తిరుపతి మున్సిపల్ బడ్జెటు

తిరుపతి, జనవరి 17: స్థానిక పురపాలక సంఘ అత్యవసరసమావేశం నిన్న సాయంకాలం చైర్మన్ సి. యస్. రామయ్యగారి అధ్యక్షతన జరిగింది. కమీషనరు ఎ. శంకరయ్యగారు ప్రతిపాదించిన 51-52 రివైజ్డు బడ్జెటు అంచనాలను, 52-53 బడ్జెటు అంచనాలను కొన్ని మార్పులతో ఆమోదించారు. (స్వ. వి.)

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో కొన్నిచోట్ల తిరిగి పోలింగు

నెల్లూరు, జనవరి 19: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో యీ దినమ బూత్ లలో, 21 వ తేదీన తిరిగి పోలింగు జరుగునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బిట్రగుంట కొవలి ఎసెంబ్లీ నియోజకవర్గంలో 1 వ నెంబరు బూత్, వావిళ్ళ కోవూరు 2 వ నెంబరు బూత్ కంగుకూరు ఎసెంబ్లీ 2 వ నెంబరు బూత్.

ఆంధ్ర రాష్ట్రోద్యమంలో విద్యార్థుల కర్తవ్యం

ఈ 27 న విశాఖలో నిర్ణయం

ఆంధ్రరాష్ట్ర సంపాదనకై స్వామి సీతారాం నాయకత్వాన ఫిబ్రవరి 12వ తేదీనుండి ప్రారంభము కానున్న సత్యాగ్రహోద్యమంలో, విద్యార్థుల కర్తవ్యమేమిటో నిర్ణయించుకోగలందులకు, యీనెల 27 వ తేదీన విశాఖపట్నంలో అఖిలాంధ్ర విద్యార్థికేంద్ర కార్యాచరణ సంఘ సమావేశం ఆంధ్రరాష్ట్ర సాధన శిబిరమందు జరుగునని, సదరు సంఘ ప్రధాన కార్యదర్శి పొన్నాడ సుబ్బారావుగారు తెలుపుతున్నారు.

దొంగఓటువేయ ప్రయత్నించినందుకు అరెస్టు

బందరు, జనవరి 18: గుడివాడ నియోజకవర్గంలో ఎలుకపాడు పోలింగు కేంద్రంలో నిన్న కృష్ణవేణి అను స్త్రీ తాను సుప్రతి అను పేరు గల వ్యక్తి పని బాలెట్ పత్రం యిప్పించవలసిందని అడిగారు.

ఆమెను పోలింగు అధికారులు అనుమానించి, పోలీసులకు స్వాధీనుచేశారు. పోలీసులు ఆమెను అరెస్టుచేశారు.

తరువాత గుడివాడ కమ్యూనిస్టు అటూరు నారాయణప్రసాద్ జామీనిచ్చి విడుదలచేశారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

వేలూరు గ్రామంలో అగ్ని ప్రమాదం

ఇద్దరు పిల్లల మరణం

వేలూరు, జనవరి 19: గురువారం నాడు వేలూరు తాలూకాలోని ఒక గ్రామంలో యిళ్లు తగలబడ్డవి. ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలు మరణించారు. 20 వేల రూపాయలకు పైగా ఆస్తి నష్టమైంది. 90 కుటుంబాలవారు నిరాశ్రయులైనారని తెలుస్తున్నది. వీరి పునరుద్ధరణను గౌరవనీయ రెవిన్యూ వర్యులనుగూర్చి అధికారులు ఆలోచిస్తున్నారు. ఒక గడ్డివాము నిప్పంటుకొని మంటలు వాయువేగాన సహాయంతో ఉళ్లో వ్యాపించాయని అంటున్నారు.

రాజమండ్రిలో ఆంధ్ర క్రైస్తవ మహాసభలు

రాజమండ్రి, జనవరి 18: రాజమండ్రి దానవాయిపేటలో చేయబడిన పెద్ద పందిళ్లలో ఆంధ్ర క్రైస్తవమహాసభలు 11, 12, 18 తేదీలలో జరిగినవి. ఆంధ్రలోని వివిధ ప్రాంతములనుండి సుమారు 500 ప్రతినిధులు వచ్చారు. ప్రతినిధులకు ఐస-భోజనము సౌకర్యములు ఉచితముగా యేర్పాటు చేయబడినాయి. యీసభల యేర్పాటు రెవరెండు శ్రీ. విజయరత్నము గారి వల్ల చేయబడినవి.

మిస్. ఎ. హైనీ (ఫిన్లండు దేశస్థురాలు), శ్రీ పి. శ్రీ. జాన్ (ఇండియన్ ఆయిల్ కంపెనీ ఉద్యోగి), జాలంటర్ ఫ్రీడర్. రెవరెండ్సు బెంజిమన్ యూకోబు, సామ్యూల్, ఎ. పి. పా, ఛార్లస్ గారలు తమ సందేశాలను వినిపించారు. 12 వ తేదీ సాయంత్రము గొప్ప ఊరేగింపు జరిగినది. శ్రీ విగ్రహపాలలో సభ జరుపబడింది. రోగుల నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు జరుపబడ్డాయి.

సమావేశకర్తలు, ఇండియా లైబిలు సొసయిటీ స్థాపకులైన ఫాదర్ దేవదాసు. రెవరెండు విజయరత్నము గార్లను సభలు జయప్రదముగా జరిపించినందుకు అభినందించారు. స్వ. వి.

గుడివాడలో టపాసంచి దొంగిలింపు

గుడివాడనుంచి భీమవరం, బందరు వైపులకు పోవు టపాసంచులు స్థానిక పోస్టుఆఫీసునుంచి రైల్వే స్టేషనుకు లాగుడుబండిలో వేసికొని తీసికొని వెళ్లుచుండగా మార్గమధ్యంలో ఒక సంచి ఎవరో దొంగిలించినట్లు, అందులో 40 రూ. రొఖ్ఖం, రిజిష్టరు ఉత్తరం వగైరా వున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

విశాఖ నౌకానిర్మాణకేంద్రం

విశాఖపట్టణం, జనవరి 18: సింధియా నౌకా నిర్మాణపరిశ్రమను స్వాధీనపరచుకో నేముందు, అందుకు సంబంధించిన ప్రాథమిక నియమాలను చర్చించేందుకుగాను, కేంద్రప్రభుత్వ పబ్లిక్ వర్క్సు ఉత్పత్తి, సప్లయిశాఖా కార్యదర్శి పి.సి. దేశాయి ఆర్థికశాఖా సంయుక్త కార్యదర్శి కె. ఆర్. పి. అయ్యంగార్, ఇకముందు యేర్పాటు కాబోయే హిందూస్థాన్ షిప్ యార్డు లిమిటెడ్ కంపెనికి కాబోయే మేనేజింగ్ డైరక్టర్ ఆర్ యల్. సుప్తా, గారలు యీ ఉదయం కలకత్తానుంచి విమానంలో యిక్కడికి వచ్చారు. కేంద్రప్రభుత్వం తీరపున వచ్చిన యీ ముగ్గురు నౌకానిర్మాణకేంద్రాన్ని దర్శించారు.

ఈ హిందూస్థాన్ లిమిటెడ్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా ఉంటుంది ఇందులో 2/3 వంతులు షేర్లు ప్రభుత్వానికి మిగతా 1/3 షేర్లు సింధియా కంపెనికి ఉంటాయి. ప్రాంచినౌకానిర్మాణ కంపెనీ తాలూకు నిపుణులతో పంపిణీలు జరుగుతున్నాయని సుప్తా చెప్పారు.

ఈ సెలాఖరులోగా హిందూస్థాన్ నౌకానిర్మాణ కంపెనీ రిజస్టరు చేయబడునని తెలుస్తున్నవి.

ఏడుకొండలవానికి పోలింగ్ ఏజెంటుచాకిరీ

తిరుపతి, జనవరి 16: మద్రాసు శాసనసభకు హిందూమహాసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న కె. వరదయ్యగారు ఎన్నికజరిగే యీ 21 వ అన్ని పోలింగు స్టేషనులోనూ తన ఏజెంటుగా శ్రీ వంకటేశ్వరుని నే నూచిస్తూ చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (రిటర్నింగ్ ఆఫీసరుగారికి తెలియపరిచారు. ఆంధ్రపత్రిక విలేఖరితో ప్రసంగిస్తూ సర్వాంతర్యామి అయిన ఆ తిరుమలేశుడొక్కడే తనకు రక్షకుడగల డని వరదయ్యగారు అన్నారు.

గ్రామదహనం: బిడ్డల మరణం

రాయవేలూరు, జనవరి 19: రాయవేలూరు తాలూకాలో గతి సోమవారం నాడు ఒక గ్రామంలో ఒక్కసారిగా అనేకయిండ్లు తగులబడినవి 90 కుటుంబాలకు యిండ్లులేవు. రూ 20,000 సొత్తు నష్టమైంది. ఈ మంటలలో ఇద్దరు బిడ్డలు కాలిపోయినారు. గడ్డివామికి నిప్పంటుకొని యీ ప్రమాదం సంభవించింది. నిరాభాగులైన జనానికి తిరిగి వసతి సౌకర్యాలు కలుగజేయుటకు అధికారులు ఆలోచిస్తున్నారు.

మచిలీపట్నం

పట్టణ ముస్లింలు, యీ నెల 19 తేదీ జవార్ పేట అన్వార్ హాలులో సమావేశమై మచిలీపట్నం ముస్లిం యూనియన్ అను పేరిట ఒక సంఘాన్ని స్థాపించుకొన్నారు. ఆము రు పటి కోజు జనాబ్ అబ్దుల్ కరీంసాహెబ్ అధ్యక్షతి జరిగిన సభలో మహమ్మద్ అజాంతుల్లా హుస్సేన్ సాహెబ్, యీ సంఘానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. కార్యవర్గ సభ్యులను నిర్ణయించే అధికారం అయినకిచ్చబడినది.

1952-53 లో 180 కోట్ల ప్రభుత్వ పెట్టుబడి

ప్లానింగ్ కమిషన్ పథకం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జనవరి 18: 1952-53లో భారతప్రభుత్వపు పెట్టుబడులు 180 కోట్ల రూపాయలవరకూ ఉంటుందనీ తెలుస్తున్నది. ప్రస్తుతం ప్రారంభింపబడ్డ అనేక ప్రాజక్టులను పూర్తిచేయటానికి ఇది తయారుచేయబడ్డది. దీనిని పంచవర్ష ప్రణాళికలో చేర్చుతూ, ప్లానింగ్ కమిషన్ తయారుచేసింది.

ఈ కార్యక్రమంలో ప్రథమస్థానం ఆహారోత్పత్తికి ఇవ్వబడుతుంది. అందువల్ల అధికాహారోత్పత్తి కార్యక్రమాలకూ, నదీ ప్రాజక్టులకూ దీనికిండ ఎక్కువగా అప్పులు ఇవ్వబడతవి.

తరవాత ప్రాధాన్యత కాందిశీకుల సహాయానికి ఇవ్వబడుతుంది. దీనికోసం 80 కోట్లు ప్రత్యేకించబడ్డది.

ఎరువులు, రైల్వేలు, టెలిఫోన్, యంత్ర పరికరాలు, పెన్సిలిన్ ఫాక్టరీల నిర్మాణం పూర్తిచేయటానికీ, విశాఖపట్నం నౌకా నిర్మాణశాలను కొనటానికీ, సివిల్ సెక్రటేరియట్, ఢిల్లీలో సెంట్రల్ జైల్, మెడికల్ కాలేజీల నిర్మాణానికీ ధనం ప్రత్యేకించబడ్డది.

నేపాల్ రైల్వే స్తంభించిపోయే ప్రమాదం

ఇండియానుంచి బొగ్గుఅందని ఫలితం

కాఠ్మాండ్, జనవరి 18: నేపాల్ ప్రభుత్వ రైల్వే బొగ్గుకొరతవల్ల పూర్తిగా స్తంభించిపోయేటట్లుగా కనిపిస్తున్నది. 64 మైళ్ల పొడుగుఉన్న ఈ రైల్వే ఇండియా నెలకు 190 టన్నుల చొప్పున సప్లయిచేస్తున్న బొగ్గునూద వదుస్తున్నది. కాని ఒక వీడాడినుంచీ ఈ సప్లయి నిలిచిపోయింది.

నేపాల్ రైల్వే జనరల్ మేనేజర్ యు. పి. బి. విలేఖరితో మాట్లాడుతూ ఇప్పుడు ఆహారపదార్థాల రవాణా కూడా నిలిచిపోయిందని వల్లడించారు.

ధక్కర్ బాపా వర్ధంతి

రాజేంద్రప్రసాద్ సందేశం

న్యూఢిల్లీ, జనవరి 15: ఠక్కర్ బాపా వర్ధంత్యుత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి డా॥ రాజేంద్రబాబు నేడొక సందేశం ఇచ్చారు. ఠక్కర్ బాపా చనిపోయి రేపటికి సరిగ్గా సంవత్సరంఅవుతుంది.

రాష్ట్రపతి తన యీ సందేశాన్ని భారతీయ ఆదివాసి సేవకసంఘానికి పంపించారు. ఠక్కర్ ఏకార్యాన్ని తలపెట్టారో ఆ కార్యంఇంకా పూర్తి కావలసివుంది. ఆ కార్యాన్ని పూర్తి చేయడమే మనం ఆయనకుఅర్పించగల జోహారుఅని రాష్ట్రపతి యిందులో ఉద్ఘాటించారు.

పంజాబు రాష్ట్రానికి అధ్యక్షుని శాసనం

సిమ్లా, జనవరి 18: పంజాబులో పెద్ద భూఖాండములు చిన్నభూఖాండములకు యాజమాన్యపు హక్కును సంక్రమింపజేసే అధికారాన్ని రద్దుచేసే శాసనమును అధ్యక్షుడు జారీచేశారు. పెద్ద భూఖాండములకు పరిహారమిచ్చేందుకు గూడా ఈ చట్టంలో యేర్పాటువున్నది.

కాంగ్రెస్‌నుండి రాజీనామాలు

కాశీ, జనవరి 17: పండితజవహర్ నేటిరాత్రి యిక్కడ ఒక బహిరంగ సభలో ఉపన్యసించిన తరువాత కాశీ నగర కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు డా॥ తుంగమ్మ తన పదవికి, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామా యిచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ వ్యవస్థ తనకు ఉత్సాహం కలిగించడంలేదని, తనవిధులు నిర్వర్తించడం కష్టంగా వున్నదని ఆమె సమర్పించిన రాజీనామాలేఖ తెలుపుతున్నది. నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ దుర్గాదాస్ భట్టాచార్యగారు, ఇంకా 8 మంది కాంగ్రెస్ వర్కర్లుకూడ గత మూడునెలల్లో కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఇంజినీర్ల సంఘానికి తిరిగి ప్రభుత్వగణ్యత

మద్రాసు, జనవరి 18: మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖ ఎంజినీర్ల సంఘాన్ని ప్రభుత్వం మళ్లీ గుర్తించింది.

ప్రభుత్వోద్యోగుల సంఘాలకు వర్తించే నియమాలను ఇకముందు ఎప్పుడూ ఉల్లంఘించరాదని సంఘం హామీ ఇచ్చి, జరిగినదానికి పశ్చాత్తాపం ప్రకటించినందువలన ప్రభుత్వం మళ్లీ గణ్యతను ఆమోదించింది.

నియమాలకు వ్యతిరేకంగా, గిండీ ఎంజినీరింగు కాలేజి సివిల్ ఎంజినీరింగు ప్రొఫెసరు కోర్కెలను సంఘం బలపరచినందుకుగాను, ఇదివరలో ప్రభుత్వం ఈ సంఘానికిచ్చిన గణ్యతను ఉపసంహరించుకున్నది.

కరువు దేశాలకోసం ప్రపంచ ఆహారనిధి

సమితి ఏర్పాటు చేయాలని భారత ప్రతినిధి విజ్ఞప్తి

పారిస్, జనవరి 17: కరువుబాధకు గురిఅయ్యే దేశాలకు తక్షణం సహాయం చేయటానికి వీలుగా అంతర్జాతీయ ఆహారనిధి శాశ్వతానిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అన్ని దేశాలూ తోడ్పడాలని భారత ప్రతినిధి నారియల్ వాలా నేడు సమితి ఆర్థిక సంఘంలో విజ్ఞప్తి చేశారు.

ఈ పథకాన్ని ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ మొదట ప్రతిపాదించింది. ఎనుమతిచేసే దేశాలన్నీ ఇప్పటి నుంచీ ఏదాదికీ కొంత మొత్తాన్ని నిలవచేస్తూఉంటే అయిదేళ్లలో ఆ నిధిని ఏర్పాటు చేయవచ్చునని ఆయన హెచ్చరించారు.

బ్రిటన్‌కు అమెరికా ఉక్కు సప్లయి

లండన్, జనవరి 18: బ్రిటన్‌కు అమెరికా వస్తుమారకం పద్దతిమీద 10 లక్షల టన్నుల ఉక్కును అమ్మడానికి ఒప్పుకుంది. ఈ అమ్మకం తర్వలో ట్రూమన్ ఒప్పందాన్ని అనుసరించి జరుగుతున్నట్లు అధికారికంగా చేసు ప్రకటించబడింది.

బ్రిటిష్ కరిబ్బియన్ వలసప్రాంతాల సమాఖ్య

నిర్మాణానికి గయానా లెజిస్లేటివ్ కౌన్సిల్ నిరాకరణ

జార్జిటౌన్ (బ్రిటిషు గయానా), జనవరి 18: బ్రిటిషు కరిబ్బియన్ వలసప్రాంతాలను ఐక్యంచేసి, సమాఖ్య నిర్మించే ప్రతిపాదనను బ్రిటిషు గయానా లెజిస్లేటివ్ కౌన్సిల్ నిన్న నిరాకరించినది. ఆ ప్రతిపాదనకు ప్రతికూలంగా 15 ఓట్లు, అనుకూలంగా నాల్గు వోట్లు వచ్చినవి.

సమాఖ్య నిర్మించాలనే ప్రతిపాదనను బ్రిటిషు హోండురాస్, బర్బిడ్ద్వీపాలు మినహాగా తతిమ్మా వలసప్రాంతాలన్నిటినిలెజిస్లేటివ్ కౌన్సిల్సు ఆమోదించినవి. బ్రిటిషు హోండురాస్, బర్బిడ్ద్వీపాలకౌన్సిల్సున్మాత్రం దానిని ఇంకా పరిశీలించవలసివున్నది.

బ్రిటిషు వలసప్రాంతాల మధ్య మరింత సన్నిహిత సహకార సంబంధాలు నెలకొల్పే విషయమై వచ్చేమే, జార్జిటౌన్ మధ్య లండన్‌లో సంభాషణలు జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

బ్రిటిష్ మంత్రివర్గ సమావేశం

వాషింగ్టన్ సంప్రతింపులపై చర్చ

లండను, జనవరి 18: విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ అధ్యక్షతి క్రింద బ్రిటిష్ మంత్రివర్గం నిన్న అపరాహ్నం డౌనింగ్ వీధిలో సమావేశమైనది. యుద్ధశాఖామంత్రి బ్రిగడీర్ ఆంథోనీ హోడ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రివర్గం ఈక్రింది విషయాలపై చర్చించినట్లు తెలుస్తున్నది:- (1) వాషింగ్టన్, ఒట్టావాలలో జరిగిన సంభాషణలపైనా, ముడిసరకుల సరఫరాపై అమెరికాతో జరుపుతున్న ఒడంబడికపైనా ఈడెన్ సమర్పించిన నివేదిక. (2) ఈజిప్టు పరిస్థితులలోని పరిస్థితి. (3) బ్రిటిషు వాణిజ్య ఆర్థిక పరిస్థితులు. మొదటి విషయంపై త్వరలోనే అధికార రీత్యా ఒక వివరణ వెలువడుతుందనికూడా తెలుస్తున్నది.

ఈజిప్టులోని పరిస్థితిపై చర్చలలో పాల్గొనే నిమిత్తమే బ్రిగడీర్ హోడ్ నిన్నటి సమావేశానికి హాజరైనారట. మంత్రివర్గ సమావేశానికి ముందు ఎటువంటి ఏర్పాట్లు జరుపలేదనీ, అత్యవసరంగా సమావేశం జరిగినదనీ ఇక్కడివారు సూచిస్తున్నారు.

ట్రూమన్-చర్చిల్ సమాలోచనలు సమాప్తి

వాషింగ్టన్, జనవరి 19: గతరాత్రి జరిగిన సమావేశంలో ట్రూమన్ చర్చిల్ రహస్య సమాలోచనలు సమాప్తమైనాయి. ఈచివరి సమావేశం వైట్ హౌస్‌లో జరిగింది.

ఈసమావేశానికి పూర్వం నిన్న చర్చిల్ బ్రిటిషు రక్షణశాఖామంత్రిగా అమెరికన్ రక్షణశాఖా కార్యదర్శి లోవిట్‌ను కలుసుకున్నారు.

ఉత్తర అట్లాంటిక్ సముద్రబలాలకు ఒక అమెరికన్ అడ్మిరల్‌ను సుప్రీం కమాండరుగా నియమించడానికి చర్చిల్ అంగీకరించినట్లు వైట్ హౌస్ ప్రకటన ఒకటి వెల్లడి చేస్తున్నది. అయితే, ఆయన తన అనుమతి పదులు కోరకుండానే ఇందుకు సమ్మతించారట.

తూర్పు అట్లాంటిక్ ప్రాంతంలో సైనిక వ్యవహారాలకు క్రమపద్ధతిలో నడవడానికి మండల స్వరూపం కొన్ని మార్పులు అవసరమని ఈ ఇద్దరు అంగీకరించినట్లు గూడా ఈ ప్రకటనలో విశదం చేయబడింది.

'విప్లవవాది, ఋషి అయిన గాంధి మహాత్ముడు

అరబ్బీభాషలో గ్రంథప్రచురణ

కైరో, జనవరి 15, ఈజిప్టు ప్రముఖ రచయితలలో కొకతె అయిన మహమ్మద్ హుసేన్ హేకల్ అబ్దుల్లా గాంధి మహాత్ముని జీవితమును గూర్చి, ఉపదేశములను గూర్చి అరబ్బీ భాషలో రచించిన గ్రంథము ఈమాసం వెలువడింది. ఈగ్రంథానికి ఆమె విస్తృతవాది అయిన మహాత్మా గాంధి అని నామకరణం చేసింది.

గ్రంథ ఉపోద్ఘాతంలో ఆమె ఇలా వ్రాసింది. "గాంధిమహాత్ముడు సుమారు యాభై కోటి మంది భారతప్రజలకు స్వాతంత్ర్యం చేకూర్చడానికిన్నీ, ప్రపంచవ్యవహారాల్లో భారతదేశానికి ప్రస్తుతి ఆగ్రస్థానం చేకూర్చడానికిన్నీ విప్లవవాది ఋషి అయిన గాంధి మహాత్ముడు అనేక దశాబ్దాల పర్యంతము అతులితమును నిలకడగలిగిన తన పథాలలో కృషి చేశారు. ఆయన పోషణను ఆయన సత్యనిరతిని మరణమునకు పైతము లెక్క చేయనిధైర్యప్రవర్తనమును అవగాహన చేసికొని, అవలంబించినప్పుడే ప్రపంచం ఆయనను గౌరవించిన వవుతుంది."

జపాను - ఇండోనీషియా ఒడంబడిక

టోకియో, జనవరి 18: యుద్ధ పరిహారములను ఇండోనీషియాకు జపాను ఏ విధంగా ఎంత యివ్వవలెనో ఆ విషయమై జపానున్ను ఇండోనీషియాయున్ను ఒక ఒడంబడికను వ్రాసికొనుచున్నవి. ఈ ఒడంబడిక మునాయిదా తయారైనదని తెలియుచున్నది. ఉభయరాజ్యాల ప్రభుత్వము ఆ ముసాయిదాను ఆమోదించాలి.

జనరల్ ఆస్పత్రిలో విడవబడ్డ పసిగుడ్డు

మదరాసు, జనవరి 19: ఈ వేళ ఉదయం జనరల్ ఆసుపత్రి ఔట్ పేషంట్సు వార్డు మేడమీద 10 రోజుల పసిపిల్లను ఎవరో విడిచిపెట్టిపోయినారు. ఆపసిగుడ్డు ఒక చీరెలో చుట్టపెట్టబడి ఉన్నది. ఎవరి శిశువు అయిందీ తెలియదు. పోలీసులుదర్యాప్తుచేస్తున్నారు.

కార్మిక వివాద పరిష్కారం

మదరాసు, జనవరి 18: పశ్చిమ గోదావరిజిల్లా వాల్పూరులోని శ్రీవేంకట సత్యనారాయణ బస్సు సర్వీసు యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన వివాదం విజయవాడ పారిశ్రామిక ట్రిబ్యునల్ చే నిచారించ బడింది. తీర్పు దినపుపత్రికలవారికిస్తున్నాము.

డి. కన్నయ్య అనే కండక్టరును, మళ్లీ పనిలోకి తీసుకోవాలి. 1951 ఫిబ్రవరి 15 నుంచి నెలకు రూ 50 చొప్పున వెనకటి జీతం ఇవ్వాలి. 1951 కి రెండు సెట్ల దుస్తులు లేదా వాటికయ్యే డబ్బు అతనికివ్వాలి. తగాదా ఖర్చుల క్రింద రూ 11 లు, అతని ప్లీడరుఫీసుకు గాను రూ 10 లు అతనికి ముట్టాలి.

ప్రతి సంవత్సరం జనవరి మాసాంతంలోపు కార్మికులందరికి దుస్తులివ్వాలనే కోరికపై తీర్పు ట్రిబ్యునల్ నుంచి అందరగానే ప్రకటించ బడుతుంది.

ఏలూరులోని యం. శ్రీరాములు అండ్ సన్సు మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసు యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన వివాదాన్ని పరిష్కరించి, పారిశ్రామిక ట్రిబ్యునల్ కింది నిఘంటువులతో తీర్పు చెప్పింది.

ఎ. సూర్యచంద్రరావు, యం. గంగరాజు, వి. దశరథరామయ్య, యస్. బసవయ్య అను కార్మికులను మళ్ళీ పనిలోకి తీసుకోవాలి. జీతాల బకాయిలు వారికివ్వాలి. ఒక్కొక్కరికి రెండేసి దుస్తుల సెట్లుగాని లేక వాటి ఖరీదును గాని ఇవ్వాలి. తగాదాకయిన ఖర్చులు, పీడరుఫీస్ వారికివ్వాలి.

ప్రతి సంవత్సరం జనవరి మాసాంతంలోపు కార్మికులందరికీ దుస్తులివ్వాలనే విషయంపై తీర్పు ట్రిబ్యునల్ పంపగానే ప్రకటింపబడుతుంది.

కేంద్ర దేశీయ వైద్యసంస్థ

మదరాసు, జనవరి 18: కేలవు ఇవ్వబడిన డాక్టరు యం. పరాంకుశం (దేశీయ వైద్యకళాశాలా ప్రిన్సిపాల్) స్థానే కేంద్ర దేశీయ వైద్యసంస్థకు అధ్యక్షుడుగా మద్రాసు ప్రభుత్వపు డాక్టరు యం. వి శ్వేశ్వరశాస్త్రిని (దేశీయ వైద్యకళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్) నియమించింది.

'బి' తరగతి రాష్ట్రాల ప్రతిపత్తి మార్పు

త్వరలో ప్రభుత్వపై ఖరీప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18: 'బి' పార్టు రాష్ట్రాల ప్రతిపత్తిని పున్నతికి చేర్చడానికి అయిన ఆలోచనలు ఒక నిశ్చిత రూపాన్ని పొందుతున్నాయి. త్వరలోనే ఈ స్వయాపం ఎట్లా వుంటుందో ప్రకటించ బడుతుందని రూఢిగా తెలుస్తున్నది.

ఈ సమస్య ఎంత ముఖ్యమైనదో దేశం యొక్క అభివృద్ధి దృష్ట్యా కేగాక, పంచవర్ష ప్రణాళిక అనులుజరపడాన్ని దృష్టిలో వుంచుకొని ఆలోచించినా వ్యక్తం అవుతున్నది. అయితే ఈ సందర్భంలో హైదరాబాదు, మైసూరువంటి పెద్దరాష్ట్రాలకు, కొన్ని సంస్థానాలను కలిపి ఒక రాష్ట్రం ఏర్పాటు చేసినా విశ్వాసం కలిగించాలకు సుస్థిర కొంత భేదాన్ని ఎంచవలసివుంది. మైసూరులోని పాలక యంత్రాంగం ఏ 'ఏ' పార్టు రాష్ట్రం పాలక యంత్రాంగానికి తీసిపోదు. అందుదాన్ని 'ఏ' పార్టు రాష్ట్రంగా మార్చి వడంవల్ల ఎట్టి ఇబ్బందిగాని కలదు. అట్లాగే హైదరాబాదులో గూడా ఏదో ఒక రకమైన పాలక యంత్రాంగం వుంది.

ఇక కర్నూలు సంస్థానాలయూనియన్ విషయానికి వస్తే అంటే వాటి ప్రతిపత్తి వేరుగా వుంది. ఇంతకాలంగా భారతసంస్థానాలు పేరుతో వరుసుకున్న ఈ ప్రాంతంలో చెప్పతగిన పాలకయంత్రం ఏమీ లేదు. అందువల్ల ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో పరిపాలన వీలుగా మండలాలు, తహసీల్లు, జిల్లాలు, డివిజన్లు వీటిని అన్నింటిని కొత్తగా ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఈ సంస్థానాలు తన చేతుల్లోకి రాగానే ప్రభుత్వం పక్కృతి వర్గ పునర్నిర్మాణానికి పూనుకుంది. పూర్వం యీ సంస్థానాల్లో ఆయా ఉద్యోగాల్లో వున్నవారి నందరిని తన మానులకు, కార్మికులకు మధ్య వచ్చిన వివాదాన్ని విచారించి, పారిశ్రామిక ట్రిబ్యునల్ కింది నిఘంటువులతో తీర్పు చెప్పింది.

ఎ. సూర్యచంద్రరావు, యం. గంగరాజు, వి. దశరథరామయ్య, యస్. బసవయ్య అను కార్మికులను మళ్ళీ పనిలోకి తీసుకోవాలి. జీతాల బకాయిలు వారికివ్వాలి. ఒక్కొక్కరికి రెండేసి దుస్తుల సెట్లుగాని లేక వాటి ఖరీదును గాని ఇవ్వాలి. తగాదాకయిన ఖర్చులు, పీడరుఫీస్ వారికివ్వాలి.

ప్రతి సంవత్సరం జనవరి మాసాంతంలోపు కార్మికులందరికీ దుస్తులివ్వాలనే విషయంపై తీర్పు ట్రిబ్యునల్ పంపగానే ప్రకటింపబడుతుంది.

పశ్చిమ గోదావరిజిల్లా, పడాలి విజయలక్ష్మి మోటారు సర్వీసు యజమాన్యాన్ అను పేరిట ఒక సంఘాన్ని స్థాపించుకొన్నారు. ఆము రు పటి కోజు జనాబ్ అబ్దుల్ కరీంసాహెబ్ అధ్యక్షతి జరిగిన సభలో మహమ్మద్ అజాంతుల్లా హుస్సేన్ సాహెబ్, యీ సంఘానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. కార్యవర్గ సభ్యులను నిర్ణయించే అధికారం అయినకిచ్చబడినది.

ఉస్మానాబాదు మోటారుప్రమాదంవార్త

అసత్యమని అధికార ప్రకటన

సికిందరాబాదు, జనవరి 19: ఇటీవల ఉస్మానాబాదు జిల్లాలో ఒకానొక మోటారు ప్రమాదంలో అయిదుగురు ప్రీడిమింగ్ ఆఫీసర్లూ, మరి యిద్దరూ మరణించినట్లు ఒక వార్తా సంస్థవారు పత్రికలకు విడుదల చేసిన వార్త పూర్తి నిరాధారమైందని హైదరాబాదు ప్రభుత్వంవారు ఇవాళ ప్రకటించారు.

రేడియో

జనవరి 22 మంగళవారం

విజయవాడ

ఉ: 7 తెలుగువారు 7-15 మద్రాసు (అ) నవ 7-30 మద్రాసు (ఆ) నవ 8 ఆంగ్లమున వార్తలు. మ: 12-30 మార్కుమిక పాఠశాల విద్యార్థులకు 1 మహిళాసంఘం 1-30 గీతములు (అ) నవ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగు వార్తలు 2 మద్రాసు (అ) న